నమస్తే తెలంగాణ

యాదాద్రి భువనగిరి

వాతావరణం
గరిష్ఠం 28°
కనిష్ఠం 14°

గురువారం 4, జనవరి 2018 | ntnews.com ntyadadri.com | పేజీలు : 16

జిల్లా కేంద్రానికి అన్ని హంగులు

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి
- భువనగిరిలో మీడియన్స్, సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం



భువనగిరిలో మీడియన్స్, సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి

3

పక్కాగా 'పది'కి ప్లాన్

- విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- జిల్లాలో 154 ప్రభుత్వ పాఠశాలలు
- మెరుగైన ఫలితాల కోసం విద్యాశాఖ కృషి

2

'గెలుపు ఎవరి సొత్తు కాదు.. శ్రమించి చూడు విజయం తప్పక నీ వాకిట తలుపు తడుతుంది.' విద్యార్థి జీవితంలో పదో తరగతి ఒక మైలురాయి.. వాటి ఫలితాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ, శ్రద్ధ వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యం కోసం డీసీఈబీ 50రోజుల పక్కా ప్రణాళికను రూపొందించింది. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా టెన్త్‌లో ఉత్తమ ఫలితాల కోసం విద్యాశాఖ చర్యలు చేపట్టింది. గత సంవత్సరంలాగే ఈ సారికూడా ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక బోధన అందిస్తున్నది. ఇందుకోసం అనుభవమున్న ఉపాధ్యాయులను నియమించింది. ప్రస్తుతం జిల్లాలో 154 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో బాలురు 2,713 మంది, బాలికలు 2,872 మంది ఉన్నారు. ఉదయం 8.45 గంటల నుంచి 9.30 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4.30 గంటల నుంచి 5.30 గంటల వరకు ప్రత్యేక క్లాసులు తీసుకుంటున్నారు.

-యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తే తెలంగాణ



మిషన్ భగీరథ పనులు వేగవంతం

కలెక్టర్ అనితారామచంద్రన్ 16



మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్

వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండాలి

డీసీపీ రాంచంద్రారెడ్డి 3



పోచంపల్లిలో సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్న డీసీపీ రాంచంద్రారెడ్డి

ముగిసిన అధ్యయనోత్సవాలు

- యాదాద్రిలో ఆధ్యాత్మికశోభ
- ఒక వైపు పారాయణాలు..
- మరో వైపు పాశుర పఠనం
- ఆరు రోజులుగా జరుగుతున్న ఉత్సవాలకు ముగింపు
- మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- స్వామివారి వైభవాన్ని వివరించిన ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు



బాలాలయంలో నిర్వహించిన శ్రీలక్ష్మీనరసింహుడి అలంకార సేవ

16

పదికి పక్కాగా...



వందశాతం ఉత్తీర్ణతకు 50 రోజుల ప్రత్యేక ప్రణాళిక
మెరుగైన ఫలితాల సాధన కోసం కసరత్తు
సర్కారు బడుల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : పదో తరగతి పైచదువులకు పునాది లాంటిది. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా పదిలో ఉత్తమ ఫలితాల కోసం విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక బోధన అందిస్తున్నది. పరీక్షల టైం టేబుల్ ఇప్పటికే విడుదల కావడంతో వందశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా డీసీఈబీ 50 రోజుల పక్కా ప్రణాళికను రూపొందించింది. కలెక్టర్ అనితా రామచంద్రన్, డీఈఓ రోహిణిల నిరంతర పర్యవేక్షణలో పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రతీ రోజు ఉదయం 8:45 గంటల నుంచి 9:30 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4:30 గంటల నుంచి 5:30 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ తరగతుల్లో విద్యార్థులకు అవసరమైన మెటీరియల్ ఇవ్వడం, సందేహాలను నివృత్తి చేయడంతో పాటు స్నాక్స్ కూడా అందిస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి గాడిన పడేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. అంతేకాదు ఉత్తమ ఫలితాలు సాధించిన స్కూళ్లకు అవార్డులు అందించనున్నారు. ఈసారి 154 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో బాలురు 2,713 మంది, బాలికలు 2,872 మంది ఉన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే అన్నివర్గాల విద్యార్థులకు కనీస సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. అంతేకాకుండా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించి పకడ్బందీగా బోధించేలా పర్యవేక్షిస్తున్నది. ఎక్కువ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు రావాలన్న పట్టుదలతో ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులకు అంకితభావంతో క్లాసులు తీసుకుంటున్నారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి తరగతులు నిర్వహిస్తున్నారు. ఏ సబ్జెక్టులోనూ విద్యార్థి ఇబ్బంది పడకుండా, భయాందోళనలకు గురికాకుండా ధైర్యాన్ని అందిస్తూ వారిలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వారికి అర్థమయ్యే రీతిలో పాఠశాలలు చెబుతున్నారని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అత్యుత్తమ స్కోరు సాధించే దిశగా...

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పది జీపీఏ సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. విద్యార్థులు ఒత్తిడి గురికాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసి పదిలో పదికి పది పాయింట్లు సాధించి, గురుకులాల్లో, పాలిటెక్నిక్ కళాశాలలు, ట్రిపుల్ఐటీలో సీట్లు పొందేలా ప్రోత్సాహమందిస్తున్నామని టీచర్లు చెబుతున్నారు. పదో తరగతి వార్షిక ఫలితాల్లో జిల్లాలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేక తరగతులకు సంబంధించి టైం టేబుల్‌ను తరగతి గదిలో ప్రదర్శించి సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు సంసిద్ధులై బోధిస్తున్నారు.

ప్రత్యేక క్యాంపులు ఏర్పాటుకు యోచన...

ఆయా పాఠశాలల్లో చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి మండల కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన చేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించే పనిలో ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణపై నిఘా ఏర్పాటు చేస్తున్నారు. ఎంఈవోలు, డిప్యూటీ డీఈవోలు పర్యవేక్షిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ రోహిణి ఆయా పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించి సూచనలు, సలహాలు అందిస్తున్నారు. ప్రత్యేక తరగతులు పక్కాగా నిర్వహించడం కోసం మండల స్థాయి అధికారులైన ఎంపీడీవోలు, తహసీల్దార్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు, వెటర్నరీ వైద్యులను అబ్జర్వర్లుగా నియమించనున్నారు. వీరే కాకుండా థర్డ్‌పార్టీ ఆయా పాఠశాలల్లో తరగతుల నిర్వహణ ఎలా జరుగుతుందనేది ఏరోజుకారోజు కలెక్టరేట్‌కు నివేదికలు అందించనున్నారు.

జిల్లాను అగ్రగామిగా నిలుపుతాం...

-డీఈవో, ఆర్.రోహిణి



ఈ ఏడాదిలో నిర్వహించే పదో తరగతి పరీక్షల ఫలితాల్లో రాష్ట్రంలోనే జిల్లాను అగ్రభాగాన నిలుపుతాం. జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. మండలాలవారీగా పాఠశాలలను తనిఖీచేసి ఉపాధ్యాయులను అప్రమత్తం చేస్తున్నాం. 16 మండలాల్లో మంచి ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నాం. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రీ ఫైనల్ పరీక్షలకు ముందే వారిని సిద్ధం చేయడానికి అన్ని సబ్జెక్టులకు ప్రత్యేక టీచర్లను ఏర్పాటు చేస్తున్నాం. ఉపాధ్యాయులు సైతం పట్టుదల, పోటీతత్వంతో బోధిస్తున్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా...



కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాం. పాఠశాలలో ప్రతి ఏడాది 98 శాతం ఫలితాలు వస్తున్నాయి. ఈ ఏడాది 100 శాతం ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. బోధన పట్ల ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాం. ప్రతీ విద్యార్థిని నైపుణ్యం కల్గిన పౌరుడిగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయుల సహకారంతో కార్యక్రమాలు రూపొందిస్తున్నాం.

–వనం రాజారాములు, మండల విద్యాధికారి, యాదగిరిగుట్ట

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం...



పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. మా పాఠశాలలో వారాంతపు పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థుల శక్తిసామర్థ్యాలను అంచనా వేస్తున్నాం. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాం. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాం. ఉదయం, సాయంత్రం గంటపాటు తరగతులు నిర్వహిస్తున్నాం.

–పల్లె సాయిలు, గోజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు, యాదగిరిగుట్ట

ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం...



ఉత్తమ ఫలితాల సాధన కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. పాఠ్యాంశాల్లో సందేహాలను నివృత్తి చేస్తున్నాం. విద్యార్థులు రెగ్యులర్‌గా పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. మా పాఠశాలలో చదివే ప్రతీ విద్యార్థి అన్ని రంగాల్లో ప్రతిభ చూపి జీవితంలో స్థిరపడాలన్నదే మా ఉద్దేశం.

–జాలిగామ రామ్మోహన్‌రావు, ఉపాధ్యాయుడు, జడ్పీహెచ్ఎస్ యాదగిరిగుట్ట


ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి...



పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించడానికి చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, వారాంతపు పరీక్షలు నిర్వహిస్తున్నాం. వందశాతం ఫలితాలతో పాటు ఉత్తమ గ్రేడ్‌లు సాధించేలా సన్నద్ధం చేస్తున్నాం. మా పాఠశాలలో త్వరలో రాత్రి 9 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నాం.

–షరీఫ్, ఉపాధ్యాయుడు, జడ్పీహెచ్ఎస్, యాదగిరిగుట్ట

మంచి మార్కులు సాధిస్తాం...



అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు సాధించడానికి ప్రతీరోజూ ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నారు. పాఠాలు అర్థమయ్యే రీతిలో బోధన చేస్తున్నారు. విషయం అర్థం కాకపోతే ఒకటికి పది సార్లు అడగాలని దగ్గరుండి భరోసా ఇస్తున్నారు. కచ్చితంగా పది పాయింట్లు తెచ్చుకుంటా.

–పి.హారిక, పదో తరగతి విద్యార్థి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, యాదగిరిగుట్ట

ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడమే లక్ష్యం...



ట్రిపుల్ఐటీలో సీటు సాధించడమే లక్ష్యంగా చదువుతున్నాం. అందుకే ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు తీసుకుంటూ కష్టపడుతున్నాం. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులకు వెళ్తున్నాం. అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రుల కలలను నిజం చేస్తా.

–ఎం.శివకుమార్, పదో తరగతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, యాదగిరిగుట్ట

ద్విచక్రవాహనం అపహరణ

చౌటుప్పల్ రూరల్: గుర్తుతెలియని దుండగులు ద్విచక్రవాహనాన్ని దొంగలించిన సంఘటన మండల పరిధిలోని ఎల్లగిరి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం గ్రామానికి చెందిన గుండ్ల సుధాకర్ రోజూలాగానే మంగళవారం రాత్రి ఇంటి ఎదుట బైక్ పార్కింగ్ చేసి పడుకున్నాడు. ఉదయం లేచి చూసేసరికి బైక్ కనబడకుండా పోయింది. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

గ్రామాభివృద్ధి కృషిచేస్తా

ఆత్మకూరు(ఎం): గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆత్మకూరు(ఎం) సర్పంచ్ బీసుచందర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు ప్రభుత్వ విప్, శాసన సభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, ఎంపీ బూర నర్సయ్యగౌడ్ సహకారంతో అనేక అభివృద్ధి పనులను చేపడుతున్నామని అన్నారు. గ్రామంలో సమస్యల పరిష్కారానికి మరిన్ని నిధులు సాధిస్తామన్నారు. సమావేశంలో ఉప సర్పంచ్ యాస కవిత, పంచాయతీ కార్యదర్శి కల్యాణ్‌రావు, గ్రంథాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ మేడి రామనర్సయ్య, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, స్థానిక నాయకులు నగేశ్, సత్యనారాయణ, మల్లేశం, కాశీనాథ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ చందర్‌గౌడ్

వైన్స్ ఎదుట సీసీ కెమెరా చోరీ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని విజయవైన్స్ ఎదుట ఏర్పాటు చేసిన సీసీ కెమెరాను మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. ఉదయం దుకాణం తెరిచే సమయంలో విషయం గుర్తించిన నిర్వాహకులు బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు.

జిల్లా కేంద్రానికి అన్ని హంగులు

సుందరీకరణ తర్వాతే రోడ్డు వెడల్పు
భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

స్వపరిపాలన హైస్పీడ్‌గా అభివృద్ధి
ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి

భువనగిరి టౌన్ : జిల్లా కేంద్రానికి ఉండాల్సిన అన్ని హంగులను భువనగిరి పట్టణానికి సమకూరుస్తానని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణం లోని ప్రధాన రహదారిలో హెచ్‌ఎండీఏ నిధులు రూ. 2.65కోట్లతో చేపడుతున్న మీడియన్స్, రూ.1.5కోట్లతో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డితో కలిసి బుధవారం ఆయన హెచ్‌హెచ్ ఫంక్షన్‌హాల్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వంతో మాట్లాడి పట్టణాభివృద్ధికి రూ. 5.5కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల

సీసీ రోడ్డు, డ్రైన్లు, పార్కుల అభివృద్ధితో పాటు మున్సిపల్ నూతన కార్యాలయ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. మున్సిపాలిటీల అభివృద్ధికి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని చెప్పారు. హెచ్‌ఎండీఏ నిధుల నుంచి పట్టణాభివృద్ధికి రూ.18.5 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. 5, 6 నెలల్లో పట్టణ మీడియన్స్, సెంట్రల్ లైటింగ్ పూర్తవుతాయని తెలిపారు. ప్రధాన రహదారి సుందరీకరణ పూర్తయిన తర్వాత రోడ్డు వెడల్పు నిర్వహిస్తామన్నారు. వ్యాపారులు, ప్రజలు స్వచ్ఛందంగా సెట్‌బ్యాక్ అవ్వాలని కోరారు. ప్రధాన రహదారిలో 4 కి.మీ. మేర మీడియన్స్, సెంట్రల్ లైటింగ్ పనులు చేపడుతున్నామని, రాయగిరి పరిధిలోని కలెక్టరేట్ వరకు విస్తరించాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వపరిపాలనలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో హైస్పీడ్‌తో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. జిల్లాకేంద్రంగా మారిన భువనగిరి పట్టణంలో ప్రజలు అవసరాల కనుగుణంగా మౌలికసౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, హెచ్‌ఎండీఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్



ఎమ్మెల్సీ ఎలిమినేటితో కలిసి ప్రధాన రహదారి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

చైర్మన్ బర్రె మహాలక్ష్మి రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చందుపట్ల వెంకటేశ్వర్‌రావు, నాగారం అంజయ్య, జిల్లా నాయకులు కొల్పుల అమరేందర్, అతికం లక్ష్మీనారాయణగౌడ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గోమారి సుధాకర్‌రెడ్డి, నక్కల చిరంజీవియాదవ్, కౌన్సిలర్లు పడమటి జగన్ మోహన్‌రెడ్డి, పొలిశెట్టి అనిల్‌కుమార్, లయిఖ్ అహ్మద్, ఫతే మహ్మద్, ఏవీ కిరణ్‌కుమార్, నాయకులు జనగాం పాండు, అబ్బగాని వెంకటేష్‌గౌడ్, సింగిరెడ్డి నర్సిరెడ్డి, చందుపట్ల రాజేశ్వర్‌రావు, చిందం మల్లికార్జున్, కంచనపల్లి నర్సింగరావు, వల్లపు ప్రవీణ్‌కుమార్, జలీల్, గంగారపు స్వామి, మున్సిపల్ ఇంజనీర్ పట్టాభి, అసిస్టెంట్ ఇంజనీర్ రాజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.

వాహనదారులు లైసెన్స్ కలిగిఉండాలి

డీసీపీ రామచంద్రారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : వాహనదారులు తప్పనిసరిగా లైసెన్, హెల్మెంట్ ధరించి వాహనం నడుపాలని యాదాద్రి భువనగిరి డీసీపీ ఈ.రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గతంలో కన్నా కమిషనరేట్ ఏర్పాటు అయినాక నేరాల క్రమబద్ధీకరణలో వృద్ధి సాధించామన్నారు. కొన్ని కేసులు పెద్దల సమక్షంలో తీర్మాణించుకునేవారని కానీ ప్రస్తుతం ప్రతీ ఫిర్యాదులపై స్పందించి కేసులు పెట్టడంతో పాటు వాటిని క్షుణంగా పరిశీలించి పరిష్కారానికి కృషిచేస్తున్నామన్నారు. కమిషనరేట్ ఏర్పాటు తర్వాత ప్రజల్లో మార్పు కనిపిస్తుంది. వారికి మంచి సేవలు అందించగలుగుతున్నామన్నారు. ఫ్రీ రిజిస్ట్రేషన్ ఆఫ్ క్రైమ్ తో ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నామన్నారు. ఇక 100 డయల్‌తో కూడా పోలీసుల నుండి మంచి రెస్పాన్స్ రావడంతో ప్రజల్లో పోలీసులపై విశ్వాసం మరింత పెరిగిందన్నారు. దానికి తోడు షీటీమ్ మంచిగా పని చేస్తుందన్నారు. మహిళలకు షీటీమ్‌పై మంచి అభిప్రాయం ఏర్పడిందన్నారు. వాట్సాప్ సమాచారం అందిస్తున్న ఆకతాయిల పనిపట్టడానికి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ

షీటీమ్ సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. ఇక సైబరాబాద్, హైదరాబాద్ కమిషనరేట్‌లో సీసీ కెమెరాల నిఘా పెరగడం వల్ల చైన్‌స్నాచర్‌లు పోచంపల్లి, బీబీనగర్, బొమ్మలరామారం మండలాల్లోని సిటీ ఔట్‌స్కట్‌లో నేరాలకు ఎక్కువగా పాల్పడుతున్నారన్నారు. పోలీసులు వారిపై ప్రత్యేక నిఘాపెట్టి వారిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే చైన్‌స్నాచింగ్‌లను నివారించవచ్చన్నారు. జిల్లాలో కొంత మేరకు సిబ్బంది కొరత ఉన్నప్పటికి పూర్తి స్థాయిలో నేరాలను అదుపుచేయడంలో ముందంజలో ఉన్నామని చెప్పాలి. ప్రస్తుతం కొందరు సిబ్బంది శిక్షణలో ఉన్నారని ఫిబ్రవరిలో కావాల్సిన సిబ్బంది అందుబాటులోకి వస్తారన్నారు. గతంలో కన్నా 2017లో కేసుల నమోదు పెరిగిందన్నారు. గతంతో 3003 కేసులు నమోదు కాగా 2017 మరో 72 కేసులు పెరిగాయన్నారు.

ఈనెల 10 వరకు లైసెన్స్ లేనివారు
పోచంపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి

ఈనెల 10 వరకు కనీసం డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు పోలీస్‌స్టేషన్‌లో పేర్లను నమోదు చేసుకుంటే వారికి పోలీసుశాఖ ద్వారా నామినల్ ఫీజుతో లైసెన్స్ మేళా నిర్వహించి లెర్నింగ్ లైసెన్స్ ఇప్పిస్తామని డీసీపీ రామచంద్రారెడ్డి తెలిపారు. పోచంపల్లి చేనేత ఇక్కత్ వస్త్రాలకు ప్రాధాన్యత పెరగడంతో ఇక్కడికి అనేక మంది వస్త్రాలు కొనుగోలు చేయడానికి వస్తున్న కారణంగా మండల కేంద్రంలో ట్రాఫిక్ పెరిగిందన్నారు. రద్దీని తగ్గించేందుకు ఇక్కడ ఇద్దరు ట్రాఫిక్ పోలీసులను నియమించి ట్రాఫిక్ ను నియంత్రించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఎక్కువ శాతం భూమి ధరలు పెరుగడంతో భూవివాద కేసులతో పాటు చీటింగ్ కేసులు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో శాంతి భద్రతల పరిరక్షణలో మంచి ఫలితాలు వస్తున్నాయని ప్రజల సహకారం పెరిగితే మెరుగైన నేరరహిత సమాజం స్థాపించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పోచంపల్లిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన పరిశీలించారు. ఇంకా అవసరమైన చోట సీసీ కెమెరాలను అమర్చాలని సూచించారు. ఆయనతో పాటు చౌటుప్పల్ ఏసీపీ రమేశ్ జాదవ్, ఎస్సై రాఘవేందర్ గౌడ్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉంది



పదవీ విరమణ పొందిన లక్ష్మీనారాయణకు సన్మానం చేస్తున్న ఎమ్మెల్సీ పూల రవీందర్

వలిగొండ: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు పూల రవీందర్, కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం పుల్లిగిల్ల గ్రామంలో జడ్పీహెచ్‌ఎస్‌లో పెండెం లక్ష్మీనారాయణ పదవీ విరమణ పొందిన సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ఎందరో భావి భారతపౌరులను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు సామాజిక సేవలో పాల్గొనాలని వారు కోరారు. సీఎం కేసీఆర్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారన్నారు. సమాజసేవలో ఉపాధ్యాయ పాత్ర కీలకమన్నారు. ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొలను మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ మెరుగు సత్యనారాయణ, పాఠశాల హెచ్‌ఎం ఆర్.నిర్మల, ఎస్‌ఎంసీ చైర్మన్ ఏశయ్య, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రవీందర్, ఎంఈవో విజయ్‌రావ్, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపేందర్, బిక్కి సత్యనారాయణ, స్వామిరాజు, మైసొల్ల కిరణ్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూ వివరాలు పరిశీలించిన కలెక్టర్



తహసీల్దార్ కార్యాలయంలో ఆన్‌లైన్ రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

ఆత్మకూరు(ఎం): అసైన్డ్ భూములను అమ్ముకున్న వారి వివరాలను బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలు కలెక్టర్ అనితా రామచంద్రన్ పరిశీలించారు. కొరటికల్, కూరెళ్ళ, పల్లెపహడ్, ఆత్మకూరు(ఎం), పల్లెర్ల గ్రామాల్లో అసైన్డ్ భూములు అమ్ముకున్నారని వారి వివరాలను సేకరించాలని కార్యాలయం అధికారులకు సూచించారు. భూ రికార్డుల ప్రక్షాళన నేటికి జిల్లాలో 92 శాతం పూర్తి కాగా 48వేల ఎకరాల వివరాలను తెలియజేశామని తెలిపారు. జిల్లాలో పూర్తి చేసిన తుది వివరాలను పరిశీలించేందుకు జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పడిన టీం 8 మండలాల్లో, జేసీ ఆధ్వర్యంలో ఏర్పడిన టీం మరో 8 మండలాలల్లో పర్యటించి పరిశీలిస్తున్నామని తెలిపారు. అన్ని మండలాల్లో ప్రభుత్వ భూములు గుర్తించి హద్దులను ఏర్పాటు చేస్తామన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా వ్యవసాయం చేసే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. ఆమె వెంట జిల్లా కలెక్టర్ కార్యాలయం సూపరింటెండెంట్ శ్రీనివాస రాజు, తహసీల్దార్ జూలూరి నర్సింహ, వీఆర్వోలు మల్లికార్జున్ రావ్, కనకయ్యలున్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో రావుల మహేందర్‌రెడ్డి

భువనగిరిరూరల్ : ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని డీఆర్వో రావుల మహేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బందితో బుధవారం సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసి ఓడీఎఫ్ గ్రామాలుగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. హరితహారంలో భాగంగా ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో వంటగదులు, శ్మశాన వాటికల నిర్మాణాలు, శ్మశాన వాటికల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు.ఎంపీడీవో జి.బాలకృష్ణ, ఎమ్మార్‌ఈజీఎస్ ఏపీవో పీబీజీ కృష్ణమూర్తి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ముబాసిర్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

Who is sitting opposite to F ?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

Bank Specialist Officers Exam Special

G.RamaKrishna
Reasoning Faculty
Raghavendra Coaching Centre,
Ameerper, Hyd
9247345095



Model Paper

Directions (1-5): In the following questions, the symbols $, %, @, © and * are used with the following meaning as illustrated below:

'P % Q' means 'P is neither greater than nor smaller than Q'.
'P $ Q' means 'P is neither smaller than nor equal to Q'.
'P © Q' means 'P is neither greater than nor equal to Q'.
'P * Q' means 'P is not greater than Q'.
'P @ Q' means 'P is not smaller than Q'.
Now in each of the following questions, assuming the given statements to be true, find which of the three conclusions I, II and III given below them is/are definitely true and give your answer accordingly.

Q1. Statements: V © K, K @ B, B $ M
Conclusions:
I. V © BII. M © KIII. M © V
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q2. Statements: D * R, R % F, F $ T
Conclusions:
I. F % DII. F $ DIII. T © R
(a) Only I is true (b) Only II is true (c) Only III is true (d) Only either I or II is true (e) Only either I or II and III are true

Q3. Statements: N @ D, D * K, K $ A
Conclusions:
I. K @ NII. A © DIII. N $ A
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q4. Statements: K @ T, T $ N, N © R
Conclusions:
I. R $ KII. N * KIII. K $ N
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q5. Statements: W % K, K © F, D $ F
Conclusions:
I. D $ KII. D $ WIII. F @ W
(a) Only I and III are true (b) Only I and II are true (c) Only II and III are true (d) All I, II and III are true (e) None of these

Directions (6-10): Study the following arrangement carefully and answer the questions given below:

4 K @ 1 E F © 2 H D % 3 8 B I M 6 * U W Y 5 $ 9 G J # 7 A

Q6. Which of the following is the eighth to the left of the nineteenth from the left end of the above arrangement?
(a) % (b) U (c) D (d) # (e) None of these

Q7. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Q8. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
(a) F 2 © (b) J G $ (c) W 5 Y (d) D 3 % (e) 5 9 $

Q9. If all the numbers in the above arrangement are dropped, which of the following will be the fourteenth from the left end?
(a) M (b) % (c) D (d) W (e) None of these

Q10. How many such symbols are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Directions (11-15): Study the following information carefully and answer the questions given below:

Eight persons, viz A, B, C, D, E, F, G and H are sitting around a circular table facing towards the centre of the table but not necessarily in the same order. Each of them has a different age viz. 21, 32, 19, 25, 27, 33, 20 and 16 but not necessarily in the same order. A, who is16 year old, sits third to the left of E. The one who is 20 year old sits on the immediate right of A. D, who is 32 year old, sits second to the right of B. B does not sit adjacent to E. C, who is 19 year old, sits exactly in the middle of
the one who is 27 year old and the one who is 20 year old. G is 21 year old and sits second to the left of H who is 33 year old.

Q11. Who sitting third to the right of D?
(a) C (b) E (c) G (d) B (e) None of these

Q12.Who is sitting exactly between G and H?
(a) The one who is 27 year old (b) The one who is 32 year old (c) The one who is 25 year old (d) The one who is 21 year old (e) None of these

Q13. Who is sitting opposite to F?
(a) B (b)A (c) C (d) D (e) None of these

Q14. Who is sitting third to the right of a person who is 20 year old?
(a) The one who is 27 year old (b) The one who is 21 year old (c) The one whois 19 year old
(d)The one who is 16 year old (e) None of these

Q15 If G is related to H, and H is related to A, in the same way, F is related to?
(a) A (b) B (c) D (d) E (e) None of these

Directions (16-20): Read the following information carefully and answer the questions given below:

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule and generates stepwise outputs till the arrangement is complete following that rule.Following is an illustration of input and steps of rearrangement till the last step.

Input: he 65 will 17 punish 39 all 23 those 45 kite 42
Step I: 650 he will punish 39 all 23 those 45 kite 42 171
Step II: will 650 he punish 39 23 those 45 kite 42 171 all
Step III: 452 will 650 he punish 39 those kite 42 171 all 233
Step IV: those 452 will 650 punish 39 kite 42 171 all 233 he
Step V: 424 those 452 will 650 punish kite 171 all 233 he 395
Step VI: punish 424 those 452 will 650 171 all 233 he 395 kite
And Step VI is the last step of the input.
As per the rules followed in the above steps, find out the answer to each of the questions given below:
Input: term 75 made 69 by 19 strong 31 from order 49 53

Q16. In which step the elements 'strong from order' found in the same order?
(a) Step I (b) Step II (c) Step III (d) Step VI (e)None of these

Q17. In step IV, which of the following word/number would be at 3rd position to the left of 4th from the right end?
(a) Order (b) 53 (c) made (d) term (e) None of these

Q18. What is the difference of numbers which is obtained by third from left end in step III and the number which is obtained in extreme right in Step I?
(a) 561 (b) 559 (c) 560 (d) 562 (e) 557

Q19. Which of the following would be the step II after arrangement?
(a) 750 term made 69 strong 31 from order 49 53 191 by (b) term 750 made 69 strong 31 from order 49 53 by 191
(c) term 750 made strong 69 31 from order 49 53 191 by (d) term 750 made 69 strong 31 from order 49 53 191 by
(e) None of these

Q20. In step IV, 'strong ' is related to 'term' and '53' is related to 'by'. In the same way '191' is related to?
(a) 692 (b) made (c) from (d) 313 (e) None of these

Directions(21-25): Read the following information and answer the questions that follow:

Seven teachers A, B, C, D, E, F and G are teaching seven subjects History, Geography, Physics, Chemistry, Maths, Biology and English from Monday to Friday. Each teacher teaches a different subject and not more than two subjects are taught on any one of the days. Chemistry is taught by B on Tuesday. D teaches on Friday but neither Geography nor Physics. F teaches History but neither on Thursday nor on Friday. A teaches English on the day on which History is taught. C teaches Maths on Monday. Geography and Chemistry are taught on the same day. G teaches on Thursday.

Q21. English is taught on which day?
(a) Wednesday (b) Monday (c) Tuesday (d) Data inadequate (e) None of these

Q22. Which of the following subjects is taught by 'G'?
(a) Biology (b) Geography (c) Physics (d) Chemistry (e) None of these

Q23. Geography is taught on which day?
(a) Monday (b) Tuesday (c) Wednesday (d) Thursday (e) None of these

Q24. Which subject is taught on Friday?
(a) Physics (b) History (c) Geography (d) Biology (e) None of these

Q25. Which of the following pairs of persons teaches on Tuesday?
(a) B and D (b) A and B (c) B and F (d) B and E (e) None of these

Directions (26-28): Study the following information carefully and answer the given questions:

P,Q,R,S,T,U,V,W,X and Y are ten members of the family. P is married to Y. Q is daughter of X. Y and X are brothers. T is sister of Q. U is mother in law of P. X is the son of V. R is the mother of T. S is the son of R. W is the mother in law of Y.

Q26.How is P related to W?
(a) Uncle (b)Aunt (c) Father (d) Mother (e) Daughter

Q27.How many female members are there in the family?
(a) Six (b) Five (c) Three (d) Two (e) Seven

Q28.How is U related to Q?
(a) Grandfather (b) Sister (c) Grandmother (d) Mother(e) Daughter

Direction (29-30): Study the following information carefully and answer the given questions:

Shobha goes 5 km west from point P and then she take right turn and walk 4km . Again she take right turn and walk 10 km and reach point Q. From Q she take left turn and walk 3km. Again she take left turn and walk 4km and reach point R. From R she walk 7km south and reach point S.

Q29. What is distance between P and S?
(a) 1m (b) 2km (c) 3km (d) 1km (e) None of these

Q30. Point P is in which direction with respect to point R?
(a) South-West (b) North-west (c) West (d)Can not determine (e) None of these

Directions (31–35): In each question below are given some statements followed by two conclusions numbered I and II.

You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements, disregarding commonly known facts. Give answer

(a) If only conclusion I follows. (b) If only conclusion II follows. (c) If either conclusion I or II follows.
(d) If neither conclusion I nor II follows. (e) If both conclusions I and II follow.

Q31. Statements:
Some light is green. No green is tree. Some tree is pen.
Conclusions:
I. Some light is not tree. II. All tree being light is possibility.

Q32.Statements:
All mouse is laptop. Some laptop is sony.
No sony is xiomi.
Conclusions:
I. Some mouse is sony. II. Some mouse is not xiomi.

Q33.Statements:
Some rural is gramin. All gramin is bank. No gramin is gomti.
Conclusions:
I. Some rural is not gomti. II. No bank is gomti.

Q34.Statements:
Some kashi is baroda. All kashi is prathma. No baroda is aryavart.
Conclusions:
I. All aryavart being prathma is possibility. II. All kashi being prathma is possibility.

Q35.Statements:
Some jeans is shirt. Some shirt is red. All red is light.
Conclusions:
I. Some jeans are red. II. All light being red is a possibility.

Directions (36-40): Study the information and answer the following questions:
In a certain code language
"house are expected thinks" is coded as " 5JG 7DV 2QZ 4RS"
"criticism helps and policy" is coded as " 5BK 2MZ 4OS 8RX "
"opposition leader said about" is coded as " 4TZ 3HH 5DO 9NL "

Q36. What is the code for 'government' in the given code language?
(a) 7MT (b) 9NT (c) 9JT (d) 9MT (e)None of these

Q37. What is the code for 'speaks' in the given code language?
(a) 15JH (b) 5KH (c) 5JI (d) 5PH (e)None of these

Q38. What is the code for 'chair' in the given code language?
(a) 4HX (b) 13HX (c) 3IX (d) 3HD (e)None of these

Q39.What is the code for 'argument' in the given code language?
(a) 7NZ (b) 17MZ (c) 7MZ (d) 7MO (e)None of these

Q40. What is the code for 'immediately' in the given code language?
(a) 9KR (b) 10KR (c) 10LR (d) 11KR (e)None of these

KEY

1-C 2-E 3-A 4-D 5-B 6-A 7-C 8-B 9-D 10-E 11-A 12-C 13-A 14-B 15-D 16-C 17-A 18-B 19-D 20-D 21-A 22-C 23-B 24-D 25-D 26-E 27-A 28-C 29-D 30-A 31-E 32-D 33-A 34-A 35-B 36-D 37-E 38-A 39-C 40-B

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

The new director of SFIO is ?

Current Affairs

Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad



1) In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh

2) The new Foreign Secretary of India is..?
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta

3) Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player

4) Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh

5) The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?
a. India b. Australia
c. Norway d. Bhutan

6) Name the country that has launched the world's largest human genome research project ?
a. Japan b. China
c. Bhutan d. India

7) Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?
a. 30th b. 31st c. 32nd d. 34th

8) Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?
a. 59th b. 60th c. 63rd d. 61st

9) Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?
a. Israel b. Iran
c. Italy d. India

10) The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati

11) Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?
a. 70th b. 71st c. 74th d. 78th

12) Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo

13) Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?
a. Bronze b. Silver
c. Gold d. None



14) Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?
a.77th b.78th c.79th d.80th

15) India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange

16) As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?
a. 2nd b. 3rd c. 4th d. 5th

17) In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim

18) Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel

19) The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla

20) Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma

21) Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora

22) Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

23) The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday

24) According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?
a. China b. Japan
c. Myanmar d. India

25) Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?
a. Samsung b. Micromax
c. Redmi d. None

26) The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary

27) President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka

28) The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?
a. Paris b. Singapore
c. London d. Hongkong

29) In which country, The world's tallest and longest glass floor bridge has been opened?
a. Japan b. Bangladesh
c. China d. India

30) India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d



ఆలేరులో సావిత్రీబాయిపూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీఆర్ఎస్ నాయకులు



ఆత్మకూరు(ఎం)లో సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



రాజాపేట సరస్వతి కళాశాలలో సావిత్రీబాయి చిత్ర టానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

ఘనంగా సావిత్రీబాయిపూలే జయంతి

ఆలేరు రూరల్: స్త్రీ విద్యాభివృద్ధికి సావిత్రీబాయి పూలే చేసిన సేవలు వెలకట్టలేనివని ఆలేరు ఎంపీపీ కాసగల్ల అనసూయ అన్నారు. సావిత్రీబాయిపూలే జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళలకు విద్యనందించేందుకు కృషి చేసిన ఘనత సావిత్రీబాయి పూలేకు దక్కిందన్నారు. అంతకుముందు సావిత్రీబాయి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్, బీఎస్పీ నాయకులు ఆకవరం మోహన్‌రావు, సంతోష్, కోటగిరి ఆంజనేయులు, దూడం మధు, కృష్ణ, ఇమ్మ కల్యాణ్, విజయ్, మోహన్, మొరిగాడి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం)లో..: సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు యువత కృషి చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.భాస్కర్ అన్నారు. సావిత్రీబాయి జయంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రావణ్, హరిత, సుజారాణి, రాధిక, రవీందర్, రూప, ఆండాలు, సత్యం, మధుకర్, సత్యనారాయణ, శ్రీధర్, జహంగీర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్‌లో..: సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు టీ మాస్ ఫోరం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీ మాస్ ఫోరం రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యుడు సుర్వంగ శివలింగం మాట్లాడుతూ దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, స్త్రీ విముక్తి ఉద్యమానికి పునాదులు వేసిన చదువుల సంఘసంస్కర్త సావిత్రీబాయి పూలే అన్నారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బొలగాని జయరాములు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి పోతుగంటి భిక్షపతి, నాయకులు రాములు, మార్గం వెంకటేశ్, వంగాల నాగరాజు, నారి శ్రీశైలం, లోడె చంద్రయ్య, యాదయ్య, బరిగెల గణేశ్, మౌళి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేటలో..: సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి కళాశాల ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్ మాట్లాడుతూ స్త్రీవిద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టీఎంఎస్ఎఫ్ జిల్లా నాయకుడు ఇంజ మహేష్, ఉపాధ్యాయులు మాధురి, గుర్రం పాండు, తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి..: సావిత్రీబాయి పూలే జన్మదిన వేడుకలు బుధవారం టీమాస్ ఫోరం నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఎరుకల వెంకటేశ్‌గౌడ్, టీమాస్‌ఫోరం మండల కన్వీనర్ పోతరాజు జహంగీర్, నాయకులు గుగులోత్ దూప్‌సింగ్, లింగయ్య, దుర్గయ్య, నర్సింహ, బిచ్చు నాయక్, సాయితేజ, నజీర్, ఇక్బాల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఒగ్గు కళాకారుడు భిక్షపతి మృతి



భిక్షపతి (ఫైల్)

ఆత్మకూరు(ఎం): మండలంలోని రాయిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ ఒగ్గు కళాకారుడు మల్లెల భిక్షపతి(70) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. 2015 సంవత్సరంలో ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఒగ్గు ఉద్భందుడు బిరుదును డాక్టర్ శ్రీ నారాయణ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఆయన మృతిపై సర్పంచ్ పంజాల వెంకటేశంగౌడ్, ఉప సర్పంచ్ జట్ట రవి, గౌరైల కాపర్ల సంఘం మండల అధ్యక్షుడు కోరె భిక్షపతి, టీఆర్ఎస్ సంస్కృతిక విభాగం మండల అధ్యక్ష, కార్యదర్శులు నల్ల కృష్ణస్వామి, మేడి శేఖర్, ఒగ్గు కళాకారులు బుచ్చయ్య, రమేశ్, రాములు, సత్తయ్య తదితరులు సంతాపం తెలిపారు.

జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు



ఆలేరు రూరల్: కలెక్టర్ అనితారాంచంద్రన్‌ను బుధవారం ఆలేరు జడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్ కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట నాయకులు గోరంట్ల మహేశ్, వంశీరెడ్డి తదితరులున్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న పడాల శ్రీనివాస్

తుర్కపల్లి: ప్రజారోగ్యంపై ప్రభుత్వం శ్రద్ధ వస్తున్నదని టీఆర్ఎస్ మండల అధ్యక్షులు పడాల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ముల్కలపల్లి గ్రామ పంచాయతీ సంగ్యాతండాకు చెందిన ఎల్‌వినోద్‌కుమార్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.26 వేల చెక్కు, వాసాలమర్రి గ్రామానికి చెందిన దరిదాస్ సక్కుబాయికి మంజూరైన రూ.8 వేల చెక్కును బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు సైతం కార్పొరేట్ వైద్యం అందించేందుకే సీఎం సహాయనిధి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పలుగుల ఉమారాణినవీన్‌కుమార్, కోఆప్షన్ సభ్యుడు ఎండీ యాకూబ్, ఎంపీటీసీ తలారిశ్రీను, కుమార్ తదితరులుపాల్గొన్నారు.

తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు

తుర్కపల్లి: తల్లిదండ్రులకు సేవ చేసినప్పుడే మానవ జన్మకు సార్థకత చేకూరుందని ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. వాసాలమర్రి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో మంగళవారం సంస్కృతి, సంప్రదాయలు తల్లిదండ్రులను పూజించడం అనే అంశంపై విద్యార్థులకు ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల సేవయే మాధవ సేవ అన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు కల్యాణి, డాక్టర్ చెన్నకిష్టయ్య, ఉపాధ్యాయులు పెసరు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆచార్య వెంకట్‌రెడ్డి

సేంద్రియ వ్యవసాయంతో రైతులకు మేలు



రైతులకు ప్లాస్టిక్ డ్రమ్ములు, జూట్‌బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న ఏవో సుజాత

మోటకొండూర్: సేంద్రియ వ్యవసాయంతో రైతులకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయాధికారి సుబ్బూరు సుజాత అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద బుధవారం పీకేవీవై పథకంలో భాగంగా సేంద్రియ వ్యవసాయం చేసే రైతులకు 100 శాతం సబ్సిడీపై వర్మీకంపోస్టు, జీవామృతం తయారు చేసుకోవడానికి ఉపయోగపడే ప్లాస్టిక్ డ్రమ్ములు, జూట్ బ్యాగులు తదితర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంతో భూసారం దెబ్బతినకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ భూమండ్ల ఐలయ్య, గ్రామ కన్వీనర్ రాణువ నర్సింహారావు, పీసరి శ్రీనివాస్‌రెడ్డి, పోచయ్య, బాలరాజు, ఎల్లారెడ్డి, వెంకన్న, పసల శౌరీ, ఏఈవోలు ప్రణయ్ రెడ్డి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట టౌన్: టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కేక్ కట్‌చేశారు. కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కర్రె కమలమ్మ, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కాటబత్తిని ఆంజనేయులు, మహేంద్ర యువసేన నాయకులు మిట్ట అనీల్‌గౌడ్, ఆవుల సాయి, మండల నాయకులు మిట్ట వెంకటయ్యగౌడ్, నువ్వుల రమేశ్, చిత్తర్ల బాలయ్య, బూడిద ఐలయ్య, వంగపల్లి అరుణ్, ఆకుల శ్రీనివాస్, కౌడె మహేందర్, బీర్ల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ సమాచారం

కూరగాయల ధరలు

టమాట	₹10	దోసకాయ	₹15
వంకాయ	₹24	ఆలుగడ్డ	₹26
బెండ	₹36	చిక్కుడు	₹46
పచ్చిమిర్చి	₹45	క్యారెట్	₹40
బీరకాయ	₹40	కీరదోసకాయ	₹32
కాకరకాయ	₹35	బీట్‌రూట్	₹35
దొండకాయ	₹24	క్యాప్సికం	₹34
గోకరకాయ	₹32	బీన్స్	₹45
క్యాబేజి	₹32	ఉల్లిగడ్డ	₹40
ఆనక్కాయ(1)	₹10	చామగడ్డ	₹30

చేపలు		నాటుకోడి	₹240
బొచ్చె, రవ్వ	₹150	**గుడ్లు**	
కొర్రమీను	₹450	గుడ్డు	₹5.00
బురదమట్టలు	₹250	డజన్‌కు	₹56
చికెన్		**మటన్**	
లైవ్ కోడి	₹115	మేక	₹500
బోన్‌లెస్	₹235	పొట్టేల్	₹550
స్కిన్‌లెస్	₹196	బోటి	₹250

సినిమాలు

లక్ష్మి: (యాదగిరిగుట్ట) : MCA (మిడిల్ క్లాస్ అబ్బాయ్)

గ్యాస్ సమాచారం

ఆలేరు రూరల్... జనవరి 1న బుక్ చేసుకున్న భారత్ గ్యాస్ వినియోగదారులకు గురువారం సిలిండర్లు సరఫరా చేస్తారు. వివరాల కోసం, ఆన్‌లైన్ నెంబర్ 9440156789. ల్యాండ్‌లైన్ నెంబర్ 08685-281111.సెల్ నెంబర్ 8465045678.

- **ఆత్మకూర్(ఎం)...** మండలంలో వినియోగదారులకు గురువారం సిలిండర్లు ఇస్తారు. ఆన్‌లైన్ నెంబర్ :9440156789. ల్యాండ్ లైన్ నెంబర్ : 086 94-287267.
- **తుర్కపల్లిలో...** శ్రీ వైష్ణవి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వినియోగదారులకు గురువారం గ్యాస్ సిలిండర్లను అందజేస్తారు. నూతన కనెక్షన్ల కో సం సంప్రదించాల్సిన నెంబర్లు 9550195232, 9912305419.
- **రాజాపేటలో...** మండల వినియోగదారులకు గురువారం సిలిండర్లు ఇస్తారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 08685248248.

– ఆలేరు రూరల్



యాదాద్రిలో నేడు..


- యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని ఉదయం 4.00 గంటలకు తెరుస్తారు.
- ఉదయం 4.00 గంటల నుంచి 4.30 వరకు సుప్రభాత సేవ నిర్వహిస్తారు.
- ఉదయం 4.30 గంటల నుంచి 5.00 వరకు బిందెతీర్థం-ఆరాధన..
- ఉదయం 5.00 గంటల నుంచి 5.30 వరకు బాలబోగం(ఆరగింపు)..
- ఉదయం 5.30 గంటల నుంచి 7.30 వరకు సర్వ దర్శనాలు..
- ఉదయం 7.30 గంటల నుంచి 8.15 వరకు నిజాభిషేకం..
- ఉదయం 8.15 నుంచి 8.45 వరకు సహస్రనామార్చన..
- ఉదయం 8.45 నుంచి మధ్యాహ్నం 12.00 వరకు సర్వదర్శనములు..
- మధ్యాహ్నం 12.00 నుంచి 12.30 వరకు మహారాజబోగం(ఆరగింపు)..
- మధ్యాహ్నం 12.30 నుంచి 3.00 వరకు సర్వదర్శనాలు..
- మధ్యాహ్నం 3.00 నుంచి 4.00 వరకు ద్వారబంధనం..
- సాయంత్రం 4.00 నుంచి 5.00 వరకు ప్రత్యేక దర్శనాలు..
- సాయంత్రం 5.00 నుంచి 7.00 వరకు సర్వ దర్శనాలు..
- రాత్రి 7.00 నుంచి 7.30 వరకు తిరువారాధన..
- రాత్రి 7.30 నుంచి 8.15 వరకు సహస్రనామార్చన..
- రాత్రి 8.15 నుంచి 9.00 వరకు సర్వదర్శనాలు..
- రాత్రి 9.00 నుంచి 9.30 వరకు మహానివేదన(ఆరగింపు)..
- రాత్రి 9.30 నుంచి 9.45 వరకు శయనోత్సవం అనంతరం ద్వారబంధనం..

పాతగుట్టలో..

- ఉదయం 5 గంటలకు సుప్రభాతం..
- 5.30 గంటలకు ఆరాధన, బిందె తీర్థం..
- 6.15 గంటలకు బాలబోగము..
- 6.45 గంటలకు సర్వదర్శనాలు..
- 8 గంటలకు నిజాఅభిషేకం..
- 8.30 గంటలకు సహస్రనామార్చన..
- 9 గంటలకు సర్వదర్శనాలు..
- మధ్యాహ్నం 12 గంటలకు మహారాజబోగం..
- 12.30 గంటలకు సర్వదర్శనాలు..
- మ. ఒంటిగంటకు ద్వారబంధనము..
- 2 -3 గంటల వరకు ప్రత్యేక దర్శనాలు..
- 3 గంటల నుంచి సర్వ దర్శనాలు..
- 5.30 గంటలకు అలంకార సేవోత్సవం ..
- 6.45 గంటలకు ఆరాధన, సహస్రనామార్చన ..
- 7.30 గంటలకు నివేదన..
- 8 గంటలకు ద్వార బంధనము ..

– యాదగిరిగుట్ట టౌన్

మత్స్యగిరి గుట్టలో..



- వలిగొండ మండలం వెంకటాపురంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ..
- 6.00 గంటలకు స్వామి నిజాభిషేకం..
- 7 గంటలకు అర్చన కార్యక్రమాలు..
- 8.30 గంటలకు తీర్థగోష్టి..
- 9 గంటలకు దర్శనం, అర్చనలు ఆరంభం..
- 12గంటలకు మహానైవేద్యం ..
- 5గంటలకు విష్ణు సహస్ర నామ పారాయణము,
- 5.30 గంటలకు నైవేద్యం,తీర్థగోష్టి..
- 6.00 గంటలకు ద్వార బంధనాలు..

– వలిగొండ

యాదాద్రీశుడికి నిత్యారాధనలు

శ్రీవారికి అభిషేకాలు, అర్చనలు
శివుడికి ప్రత్యేక పూజలు
సత్యనారాయణస్వామి వ్రతాలు

యాదగిరిగుట్ట టౌన్ : యాదాద్రి శ్రీలక్ష్మీనర్సింహస్వామి వారి ఆలయంలో బుధవారం శ్రీవారికి నిత్యారాధనలు జరిగాయి. ఉదయం బాలాలయంలో శ్రీవారిని అభిషేకించి అర్చనలు చేశారు. మండపంలో అష్టోత్తర పూజలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రమే కొండకు చేరుకున్న భక్తులు బుధవారం ఉదయం విష్ణుపుష్కరిణిలో స్నానమాచరించిన భక్తులు క్షేత్రపాలక శ్రీఆంజనేయస్వామి వారికి పూజలు నిర్వహించి శ్రీవారి దర్శనం కోసం ధర్మదర్శనం క్యూలైన్లలో బారులు తీరారు. అనంతరం స్వామి అమ్మవారలను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వత వర్ధనీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఉపాలయంలో శివుడికి అభిషేకం, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. పాత లక్ష్మీ నరసింహస్వామివారి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. రద్దీ కారణంగా కొండపైకి వాహనాలను అనుమతి నిరాకరించిన పోలీసులు భక్తుల సౌకర్యార్థం కొండ కింద తులసీ వనంలో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు.



భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్న అర్చకులు



అష్టోత్తర పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



శ్రీవారికి హారతిస్తున్న అర్చకులు

స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలి

కలెక్టర్ అనితారామచంద్రన్

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని కలెక్టర్ అనితారామచంద్రన్ పిలుపునిచ్చారు. బుధవారం నుంచి ఈ నెల 24 వరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కోసం ఏర్పాటు చేసిన కళాజాతలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారంకార్యక్రమాలు విధిగా నిర్వహించి గ్రామీణ ప్రజలను చైతన్యపర్చాలని తెలిపారు. కార్యక్రమంలో జేసీ రవినాయక్, డీఆర్డీవో మహేందర్‌రెడ్డి, ఆలేరు జడ్పీటీసీ బొట్ల పరమేశ్ పాల్గొన్నారు.

5న సంగం శరణం గచ్ఛామి నృత్య ప్రదర్శన

రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం సాయంత్రం 6 గంటలకు అంబేద్కర్ జీవిత చరిత్రపై 'సంగం శరణం గచ్ఛామి' నృత్య ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ శాంతి చక్ర ఇంటర్నేషనల్ సంస్థ కళాకారులతో 70 నిమిషాల పాటు అంబేద్కర్ జీవిత చరిత్రపై సాంస్కృతిక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు చెప్పారు.జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శనలో సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కళాకారులు, అభిమానులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



కళాజాతలను జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ అనితారామచంద్రన్

నేడు లూయిస్ బ్రైలీ జన్మదినోత్సవ వేడుకలు

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : లూయిస్ బ్రైలీ జన్మదినోత్సవం సందర్భంగా గురువారం భువనగిరి మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణలో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అనితారామచంద్రన్ తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం మొలవుతుందని తెలిపారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

రామన్నపేట: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఎంపీడీవో జానకీరెడ్డి ఆవిష్కరించారు. బుధవారం మండల కేంద్రలంలో టీపీయూఎస్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలల బలోపేతానికి అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీపీయూఎస్ మండలాధ్యక్షుడు శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో జానకీరెడ్డి

అక్రమ వెంచర్లపై ఫిర్యాదు



కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎంపీపీ

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని అక్రమ వెంచర్లపై తగిన చర్యలు తీసుకోవాలని హెచ్ఎండీఏ కమిషనర్ చిరంజీవులకు ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారులు లాభార్జనే ధ్యేయంగా వెంచర్లు చేస్తున్నారని వారు వినతిలో పేర్కొన్నారు. తక్షణమే అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు. ఆయన వెంట వైస్‌ఎంపీపీ కాయితీ రమేశ్‌గౌడ్, ఎంపీటీసీలు బూర్గు కృష్ణారెడ్డి, కొండ యాదగిరి ఉన్నారు.

రైతులకు నిరంతర కరెంట్ ఒక వరం




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట: వ్యవసాయ రంగానికి నిరంతర కరెంటు రైతులకు ఒక వరమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం జేపీ ఫంక్షన్‌హాల్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని కరెంటు ఉత్పత్తిని ప్రాంభించి నూతన సంవత్సర కానుకగా రైతులకు అందించిన సీఎం కేసీఆర్ అని ఆయన తెలిపారు. రైతులకు రుణమాఫీ, ఎరువులకు రూ.8వేలు పెట్టుబడులకు, అన్ని ప్రభుత్వ పతకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్‌దని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గంగుల రాజిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, ఎండీ.నాసర్, రామిని రమేశ్, కక్కిరేని విజయ్‌కుమార్, జినుకల ప్రభాకర్, గుత్తా నర్సిరెడ్డి, మధుబాబు, కునూరు కృష్ణ, జెల్లా వెంకటేశ్, వనం విఠల్, సాల్వేరు లింగం, ఎండీ అక్రం, అస్లాం బేగ్, మల్లేశ్, బొడ్డుపల్లి లింగయ్య, ప్రసాద్, భిక్షం, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆన్ లైన్ సరళీకరణ త్వరగా పూర్తి చేయాలి

మోటకొండూర్: భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా చేసి ఆన్‌లైన్ సరళీకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు రానివ్వకుండా చూడాలని జేసీ రవినాయక్ తహసీల్దార్‌లకు సూచించారు. బుధవారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో భూ రికార్డులు, ఆన్‌లైన్ సరళీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ క్రమంలో పలు రికార్డులను పరిశీలించి, రైతుల పంపిణీ చేస్తున్న 1 (బీ) ఫారాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల వ్యవసాయ భూముల వివరాలు ఆన్‌లైన్ సరళీకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇక నుంచి రైతులు భూ సమస్యలు రాకుండా చూడాలన్నారు. రైతులు సమస్యలను అధిగ మించేలా రెవెన్యూ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు అందించిన 1(బీ), రైతు ఖాతాలు, భూ విస్తీర్ణం, సర్వే నంబర్ల వివరాలను అడిగి రికార్డులు క్షుణంగా పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.కృష్ణమూర్తి, డిప్యూటీ తహసీల్దార్ సత్యానారాయణ, సురేశ్, ఆర్ఐ అరిగే యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ రాము, వీఆర్వోలు శ్రీనివాస్, యాదగిరి,అహ్మద్, పాషా, అయిలయ్య, పరమేశ్, గుర్రాల బాలకృష్ణ ఉన్నారు.



మోటకొండూర్ తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న జేసీ రవినాయక్

చలి పంజా

- పెరిగిన చలి తీవ్రత
- ఉదయాన్నే వీస్తున్న శీతలగాలులు
- వారం రోజులుగా తగ్గిన ఉష్ణోగ్రతలు
- బిక్కుబిక్కుమంటున్న కూలీలు, కార్మికులు
- చలి నుంచి కాపాడుకోవాలంటున్న నిపుణులు

ఎముకలు కొరుకుతున్న చలి.. ప్రజలు గజగజ వణుకుతున్నారు. ఉదయం 10 గంటలు దాటినా తగ్గని చలిగాలులు.. సాయంత్రం 5 దాటితే చాలు మళ్లీ వణుకు షురూ.. ఇలా వారంరోజులుగా ఉష్ణోగ్రతల్లో భారీ మార్పులు చోటు చేసుకోవడంతో రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది. ఇలాంటి సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి. చలి నుంచి రక్షణ పొందేందుకు తగు చర్యలు తీసుకోవాలి. శరీరాన్ని కాపాడుకోవాలి. ఆరోగ్యాన్ని రక్షించుకోవాలి. చలి.. దాని తీవ్రత..రక్షణ చర్యలు తదితరాలపై ప్రత్యేక కథనాలు..



మరుపురాని కాలం

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తే తెలంగాణ : చలిపంజాకు ఎవరూ మినహాయింపు కాదు. అందరికీ దాని ప్రభావం తప్పదు. కానీ దాన్ని ఎదుర్కొనే విధానంలోనే తేడాలుంటాయి. చలి ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో జనజీవనమే స్తంభించిపోతుంది. ఈ కాలం మరపురానిది. ఈ కాలంలో ఉదయాన్నే బయటికి వెళ్లాలంటే కండరాలు, చర్మం బిగుసుకపోతాయి. ఏ కాలంలో చేసిన పనులు మరచి పోవచ్చేమో కానీ శీతాకాలంలో చేసిన పనులు అస్సలే మరచిపోలేము. చలి ముదరుతున్నా కొద్ది గ్రామీణ తెలుగు లోగిలి ఎంతో ఆకర్షణీయంగా తయారవుతుంది. మకర సంక్రాంతి ఆగమనమే అని చెప్పక తప్పదు. కొత్త పంట బండ్ల మీద ఇంట్లోని గాదెల వైపు పరుగులు తీస్తుంది. మంచు బిందువుల్లో తడిసిన ముద్ద బంతులు.. గుమ్మంలో ముత్యాల ముగ్గులు.. సూర్యుడిని, గ్రామీణుల్ని మేలుకొలిపే హరిదాసు పాటలు.. గంగిరెద్దుల ఆటలు.. బోగి మంటలు.. ఆనందపరిచే ఆటల పోటీలు.. కొన్నిచోట్ల కోడి పందేలు.. ఇలా ఎన్నింటినో మొదలైనవన్నీ శీతాకాలంలో తీసుకొచ్చే కొత్త అందాలు. గుండెలను, తనువును ఉదయం, సాయంత్రం వేళల్లో వణికించనా మన సంప్రదాయ బావుకతను ఇనుమడండింపజేసిదీ ఈ హేమంత రుతువులో వచ్చే చలికాలమే.

కోటులోనే కుంపటి..

మన దేశంలో శీతాకాలం గమ్మత్తుగా ఒక్కో ప్రాంతంతలో ఒక్కో రకంగా ఉంటుంది. చాలా ప్రాంతాల్లో మరీ ఎక్కువ కాలం ఉండదు. కాబట్టి చాలామంది ఈ కాలాన్ని ఆనందంగా గడపాలనుకుంటారు. రూమ్ హీటర్లు, ఎయిర్ కండీషన్డ్ గదుల్లో నులి వెచ్చదనాన్ని కొనుక్కునే భాగ్యవంతులు కొందరైతే, మంచాల కింద కుంపటి వెలిగించుకొని, శాలువాలనూ, రగ్గుల్లోనూ వెచ్చదనాన్ని వెతుక్కునేవాళ్లు మరికొందరు.. అయితే చలి ఎక్కువగా ఉన్న కాశ్మీరీలు మాత్రం కాంగ్డీలను అక్కున చేర్చుకుంటారు. కాంగ్డీ లేందే ఇల్లు కదలరు. సరికాదా, దీన్ని తమ పక్కన పెట్టుకునే నిద్రపోతారట. సిల్కు టోపీ పెట్టుకొని, ఎంబ్రాయిడరీ కోటు వేసుకొని పెళ్లికి వెళ్లాలన్న కోటులోపల వెచ్చదనాన్ని అందించే కాంగ్డీ తోడుండాల్సిందే. మహిళలు అయితే షాల్ కప్పుకొని లోపల దీన్ని పట్టుకుంటారట. ఇంతకీ ఈ కాంగ్డీ ఎమిటంటే వీలుగా ఉండే ఓ చిన్న ఎదురు బుట్టలో మట్టి కుండను ఉంచి అందులో బొగ్గు, బూడిద వేసి వెలిగిస్తారు. ఇది చాలా సేపు రగులుతూ వెచ్చదనాన్ని ఇస్తుంది. వంకర్లు పోతున్న వేళ్లను కాంగ్డీ మీద పెట్టి సరిచేసుకుంటారట! చలి బాధితులు.

చలి.. విశేషాలు..

- అంతరిక్షంలో మృత నక్షత్రం నుంచి వెలువడిన వాయువుల నుంచి, ధూళి నుంచి ఏర్పడిన నెబ్యులాను విశ్వంలో కెల్లా అతి చల్లని ప్రాంతంగా గుర్తించారు. అక్కడ ఎప్పుడూ మైనస్ 272 సెంటీగ్రేడు డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది.
- అంటార్కిటికాలోని ఒస్లోక్‌లో చరిత్రలోనే అతి తక్కువ ఉష్ణోగ్రత ఉంటుంది. ఇక్కడ 1983 జులై 21న మైనస్ 89.4 డిగ్రీల సెంటీగ్రేడ్ రికార్డయింది. అంటే సాధారణ ఉష్ణోగ్రత కన్నా సుమారు 100 డిగ్రీల సెంటీగ్రేడ్ తక్కువన్నమాట.
- ప్రపంచంలో కెల్ల నివాసిత శీతల ప్రాంతాల్లో రెండోది మన మంచుకొండల్లోనే ఉంది. అదే కాశ్మీర్‌లోని ద్రాస్. సుమారు 16 వేల మంది ముస్లింలు అక్కడ నివసిస్తున్నారు. మనదేశమంతటా వరుణిడి కటాక్షం కోసం పూజలు చేస్తే ద్రాస్ ప్రజలు మాత్రం సూర్యుడి కరుణాల కిరణాల కోసం ప్రార్థనలు చేస్తుంటారు. చలికాలంలో వీళ్లు మంచును కరిగించుకొని నీటిని తాగాల్సిందే. 1995లో మైనస్ 60 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు చేసుకొని సైబీరియాతో సై అంది.
- 1946 జనవరి 8న రాత్రి భాగ్యనగర వాసుల్ని చలి గజగజ వణికించింది. 400 సంవత్సరాల పైబడిన నగర చరిత్రలో బహుశా అదే అత్యంత శీతల రాత్రి కావచ్చు. ఆ రోజు 61 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.
- బ్రిటన్‌లో ఒక్కో కుటుంబం చలికాలంలో వెచ్చని గూటి కోసం తమ ఆదాయంలో 10 శాతం ఖర్చు పెడుతారట. అన్నింటా ముందున్న ఆ దేశంలో చలి కాలంలో వచ్చే వ్యాధుల వల్లే ఏటా వేల మంది చనిపోతుంటారని అంచనా.
- అల్లం, వెల్లుల్లి, మిరియాలు, దాల్చిన చెక్క, యాలకుల్లాంటివి రక్త ప్రసారాన్ని మెరుగుపరుస్తాయి. శరీరానికి కావాల్సిన వేడిని అందిసాయి.
- చలికాలంలో వచ్చే పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అయితే వీటిని చల్లటి పానీయాల రూపంలో కన్నా వేడి సూపుల ద్వారా తీసుకోవడం మంచిది.
- స్టీలు కన్నా కూడా ఉన్ని ధృడమైనదన్న విషయం మీకు తెలుసా అంటున్నారు వస్త్ర పరిశోధకులు. ఊలు అగ్ని నిరోధకంగా కూడా పనిచేస్తుంది.
- సముద్రం మధ్యలో ఉన్న ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో చలి చాలా ఎక్కువ. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ఉన్నిలో 80 శాతం ఉన్ని ఆస్ట్రేలియా దేశమే ఉత్పత్తి చేస్తుంది. ఆ దేశంలో కేవలం ఉన్ని కోసమే 12 కోట్ల గొర్రెల్ని పెంచుతున్నారు. ఏటా ఈ దేశం మూడు లక్షల బేళ్ల ఊలును విక్రయిస్తుంది. ఏటా 78 కోట్ల 60 లక్షల కిలోల ఉన్నిని ఎగుమతి చేస్తోంది.



బహుపరాక్..!

- **చలి నుంచి రక్షణ పొందండి..**
- చలికి చర్మం పొడిబారుతుంది. దీంతో శరీరం బాగా బిగుతుగా ఉంటుంది. చలికి బాగా వణికిపోతాం. ద్విచక్రవాహనంపై వెళ్లే సమయంలో బాగా చలేస్తుంది. ఇలాంటప్పుడు స్కార్ఫ్, జర్కిన్, తలకు హెల్మెంట్, కాళ్లకు షూ, చేతులకు గ్లౌజులు వేసుకోవాలి.
- శరీరానికి లోషన్, మాయిశ్చరైజర్లు రాసుకోవడం వల్ల కోమలంగా మారుతుంది. గ్లిజరిన్, కొబ్బరి నూనె లాంటివి స్నానం చేసిన వెంటనే శరీరానికి రాసుకోవాలి.
- ఒంటికి గ్లిజరిన్ లాంటి సబ్బులు వాడాలి. సబ్బుతో శరీరాన్ని మొత్తం రుద్దకూడదు. పీహెచ్ 7కు తక్కువ ఉన్న సబ్బులు చర్మాన్ని రక్షిస్తాయి.
- వారానికోసారి, ఆలివ్ ఆయిల్, కొబ్బరి నూనెతో మసాజ్ చేసుకోవాలి. తరువాత తలస్నానం మేలు.
- గోరువెచ్చటి నీటితో స్నానం చేయాలి. ముందుగా వైట్ ప్యారాఫిన్, పెట్రోలియం జెల్లీ, లిక్విడ్ ప్యారాఫిన్ లాంటి మాయిశ్చరైజర్లు రాసుకుని స్నానం చేయడం మేలు.
- చలికి కళ్ల చుట్టూ దురద వచ్చే ప్రమాదం ఉంది. దీన్నుంచి రక్షించుకోవడానికి విటమిన్-ఇ క్రీమ్ రాయాలి.
- చలికి పెదాలు పగిలి రక్తాలు కారే ప్రమాదముంది. వ్యాజిలిన్, లిప్‌బామ్ లాంటివి రాయాలి.
- చలికాలంలో ఎగ్జిమా లాంటి చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదముంది. నీరు కారి పొక్కులు వస్తాయి. ఇలాంటప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.
- రాత్రివేళల్లో విధులు ముగించుకుని వెళ్లేవారు సింథటిక్, స్కిన్ ప్రొటెక్షన్ కోట్లను ధరించాలి. తలకు హెల్మెంట్, జర్కిన్లు, కాళ్లకు షూ ధరించాలి.
- చలిలో చిన్నపిల్లలను, వృద్ధులను తిప్పడం మంచిది కాదు. వీరు వెచ్చని దుస్తులు ధరించాలి.
- కొందరు చలికాలం కదా అని బకెట్ల కొద్దీ వేడి నీళ్లతో స్నానం చేస్తుంటారు. దీనివల్ల శరీరంపై ఉండే కణాలు చనిపోతాయి. చర్మం ముడుతలు బారుతుంది. ఫలితంగా వయసు మీద పడినట్లు కనిపిస్తుంది. అందుకే పది నిముషాలకంటే ఎక్కువ సేపు స్నానం చేయొద్దు. రోజూ పడుకునే టప్పుడు, నిద్ర లేవగానే మాయిశ్చరైజర్లు రాసుకోవడం మరువొద్దు.



గుండె సంబంధ బాధితులు.. జాగ్రత్తలు

గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారు చలికాలంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వీలైనంత వరకు చలిలో తిరగకుండా ఉండటం మంచిది. చలిలో గుండెపోటు, ఛాతీ నొప్పులు వచ్చే సూచనలు ఉన్నాయంటున్నారు ఫిజీషీయన్లు. హృద్రోగంతో బాధపడేవారు సమయానికి మందులు వేసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. చలికి సైనస్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వీలైనంత వరకు సూర్యుడు కాస్త వెలుగులోకి వచ్చిన తరువాతే జాగింగ్, వ్యాయామం చేయడం మంచిది. సాయంత్రం వేళల్లో మరీ మంచిది. ఉదయాన ఇంట్లోనే యోగా చేయడం మేలు. రాత్రిపూట ప్రయాణించాల్సి వస్తే స్వెట్టర్, జర్కిన్, మంకీ క్యాప్ తప్పనిసరిగా ధరించాలి.





ఆస్తమా రోగులు అప్రమత్తంగా ఉండాలి

- ఆస్తమా ఇబ్బంది ఉన్న వారు చలిగాలి వీచే సమయంలో ఆరుబయట తిరగరాదు. వ్యాధిని అదుపులో ఉంచే ఔషధాలను క్రమం తప్పకుండా వాడాలి.
- చల్లని పానీయాలు, ఐస్‌క్రీములు, చాక్లెట్లు తదితర వాటికి దూరంగా ఉండాలి.
- శరీరమంతా ఉలెన్ దుస్తులు కప్పుకోవాలి. ముఖ్యంగా మంకీ క్యాప్, స్కార్ఫ్ ధరించాలి..
- వేడి పదార్థాలే భుజించాలి.
- ఫ్యాన్ అధిక వేగంతో ఉండకూడదు.
- చలి బాగా ఉంటే రూమ్ హీటర్ వాడాలి.
- పడని ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి.
- దోమల కాయిల్స్ వాడటం మానేయాలి.
- నీరు వేడి చేసి చల్లార్చి తాగాలి.
- గోరువెచ్చని నీటితో స్నానం చేయడం మంచిది.

వృద్ధులు.. మీ ఆరోగ్యం కాపాడుకోండి..

- పెద్ద వయసు వారికి వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. దాంతో శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు అధికంగా వచ్చే అవకాశముంది. పొగతాగడం, మత్తు పానీయాలు తీసుకోకూడదు.
- శరీర ఆరోగ్యాన్ని బట్టి వారు సూర్యుడు వెలుగులోకి వచ్చాకే వ్యాయామం చేయాలి.
- చర్మానికి లోషన్స్ రాసుకోవాలి. లేదంటే చర్మం పూర్తిగా బిగుసుకుపోతుంది.
- వ్యాయామానికి ఒక్కరే వెళ్లకుండ ఒక్కరిని వెంట తీసుకెళ్లాలి.

చక్కటి ఆహారంతో చలి దూరం

నీలగిరి : ఉష్ణోగ్రతలు తగ్గడంతో రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతోంది. ఇలాంటి సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా మనం తీసుకునే కొన్ని ఆహార పదార్థాలతో ఈ సమస్యలను అధిగమించివచ్చునని నిపుణులు చెబుతున్నారు. చలిని తట్టుకోవాలంటే మనం ఎలాంటి ఆహారం తీసుకోవాలో చూద్దాం.



పాలకూర : ఆకుకూరలు చలికాలంలో ఎంతో మేలు చేస్తాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. పాలకూర ఇనుము, కాల్షియం, సమృద్ధిగా లభిస్తాయి. ప్రతిరోజూ పాలకూరను ఉడికించి లేదా సూపు, రసం రూపంలో తీసుకుంటే ఎంతో మంచిది. ఎముకల పటిష్టానికి దోహదం చేస్తుంది. చలి నుంచి కొంత ఉపశమనం పొందవచ్చు.



దానిమ్మ : సకల పోషకాల నిధి దానిమ్మ. రక్తకణాల వృద్ధికి దోహదం చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజ లవణాలు, పాస్ఫరస్ లభిస్తాయి. ఇవి రోగనిరోధక శక్తి పెంచి శరీరం అనారోగ్యం బారిన పడకుండా కాపాడుతుంది.




డ్రైఫ్రూట్స్ : చలికాలంలో తప్పనిసరిగా తీసుకోవాలి. అన్నిరకాల డ్రైఫ్రూట్స్‌లో పోషకాలు మెండుగా ఉంటాయి. చలికాలంలో కావాల్సిన శక్తి వీటితో లభిస్తుంది. జీర్ణ శక్తిని అధికం చేస్తాయి. రక్తాన్ని బాగా శుద్ధి చేస్తాయి. డ్రైఫ్రూట్స్ సహజంగానైనా, ఆహారంలో భాగంగానైనా తీసుకోవచ్చు. ఇలా రోజువారీ ఆహారంలో పైన పేర్కొన్న ఆహార పదార్థాలను తీసుకుంటే చలికాలంలో వచ్చే వ్యాధులతో పాటు వెచ్చదనాన్ని పొందవచ్చు.



నువ్వులు : నువ్వులను తగినంత మోతాదులో తీసుకుంటే శరీరానికి చక్కని వేడి లభిస్తుంది. నువ్వుల్లో కాల్షియం, ఖనిజ లవణాలు, మాంగనీస్, ఇనుము, మెగ్నీషియం తదితర పోషకాలు సమద్దిగా లభిస్తాయి. భోజనం తర్వాత నువ్వులతో చేసిన పదార్థాలను తీసుకోవడంతో ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. నువ్వులు చర్మం పొడిబారకుండా ఎల్లప్పుడూ తేమగా ఉంచుతాయి.



చిలగడదుంపలు (మొరంగడ్డ) : ఇవి చక్కటి పోషకాహారం.ఈ దుంపలు శరీరానికి కావాల్సిన వేడిని అందిస్తాయి. పిల్లలు, వయోజనులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ దుంపల్లో ఉండే పీచు కార్బొహైడ్రేట్స్ విటమిన్-ఎ, సీతో ఖనిజ లవణాలు శరీరానికి అందిస్తాయి. మొరంగడ్డలను ఉడికించి కొద్దిగా ఉప్పు, మిర్యాల పొడి చల్లుకుని తింటే ఆ మజాయే వేరు. దీంతో చలికాలంలో ఎదురయ్యే సమస్యలను నివారించవచ్చు.



వేరుశెనగలు : వేరుశెనగల్లో విటమిన్-ఈ, బీ3 పుష్కలంగా ఉంటాయి. మోనో శాచ్యురేటెడ్ ఫ్యాట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండెకు మేలు చేస్తాయి. వేరుశెనగ గింజల్లో నూనె శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో తేమను పెంచి చర్మం పొడిబారకుండా కాపాడుతుంది.



శీతాకాలం.. జబ్బులతో ప్రమాదం


నేరేడుచర్ల : శీతాకాలం శరీరాన్ని వణికిస్తోంది. రోజు రోజుకూ చలిపంజా విసురుతోంది. ఉదయం వేళల్లో మంచుకురుస్తూ సాయంత్రం సూర్యాస్తమయం తర్వాతా చలిగాలులు వీస్తున్నాయి. ఇక రాత్రి, తెల్లారే సమయాన బయటకు రాని పరిస్థితి. గత వారం రోజులుగా పెరిగిన చలితో వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. ముఖ్యంగా ఈ కాలంలో జలుబు చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధులతో ఇబ్బంది పడతారు. చర్మం పగుళ్లు (ఎగ్జిమా), డెర్మటైటీస్, చుండ్రు, పిటీరియా, సిస్ ఆల్బా, సోరియాసిస్, సిస్ ఆల్బా, సోరియాసిస్, ఫంగల్ ఇన్‌ఫెక్షన్, చిల్‌బ్లెయిన్స్ వంటి వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉంది. వృద్ధులు, చిన్నపిల్లల్లో శ్వాసకోస వ్యాధులు, న్యూమోనియా పెరుగుతోంది. ఇందుకు ప్రభుత్వ దవాఖానలకు వచ్చే బాధితుల సంఖ్యే నిదర్శనం, శీతాకాలం వ్యాధులతో చాలా మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారుల సలహాలు, సూచనలు..



తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- శ్వాసకోశ వ్యాధులతో బాధపడే పిల్లలకు తక్షణమే వైద్యం అందించాలి. లేదంటే తీవ్రత పెరిగి న్యుమోనియాగా మారుతుంది. ఇది ప్రాణాంతకం.
- శర్మ పొడిబారకుండా తగిన జాగ్రత్తలు, సూచనలు పాటించాలి.
- వృద్ధులు, పిల్లలు చలిలో తిరగకుండా చూసుకోవాలి.
- నీరు బాగా తాగాలి. విటమిన్ ఏ, సీ లభించే పండ్ల రసాలు తీసుకుంటే మంచిది.

జాగ్రత్త తీసుకుంటే మేలు



చలికాలంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి. జలుబుతో పాటు వివిధ రకాల జబ్బులు సోకే ప్రమాదముంది. ఈ కాలంలో చిన్న పిల్లలు, వృద్ధులు తీవ ఇబ్బందులు పడుతారు. అలాంటి వారు చలికి తట్టుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. తగు జాగ్రత్తలు పాటిస్తే ప్రతి ఒక్కరూ ఈ కాలంలో వ్యాధులకు దూరంగా ఉండవచ్చు.

– డాక్టర్ ఎం. గిరిధర్, యాదగిరిగుట్ట

అధిక మంచు.. ఆరోగ్యానికి ముప్పు



హుజూర్‌నగర్‌టౌన్ : ఇటీవల చలి మరింత పంజా విసురుతోంది. మంచుతో పట్టణాలే తడిసి ముద్దవుతుండగా ఇంకా దట్టమైన అడవులు విస్తరించిన ఉన్న గ్రామీణ ప్రాంతాలలో చలి తీవ్రత జనాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మంచే కదాని నిర్లక్ష్యం చేస్తే మన ఆరోగ్యంపైనే తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇలాంటి సమయంలోనే కాస్త జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులను మాత్రం ఈ శీతాకాలంలో కంటికి రెప్పలా కాపాడుకోవడం మంచిది.

జీవక్రియల్లో మార్పు

ఇతర ఋతువుల కంటే శీతాకాలం చాలా భిన్నంగా ఉంటుంది. ఉదయం 7 గంటలైనా సూర్యుడు కనిపించకపోవడం, సాయంత్రం 4 గంటలకే అస్తమిస్తాడు. ఆ తరువాత ఎముకలు కొరికే చలిగాలులతో శరీరంలోని జీవక్రియల్లో మార్పు సంతరించుకుంటుంది. తద్వారా జలుబు, జ్వరంతో పాటు ఇతర శరీర రుగ్మతలతో బాధపడాల్సి వస్తుంది.

గుండెల్లో పెట్టుకోవాలి

60 ఏళ్లు పైబడిన వృద్ధులు వేకువజామున కాలినడకను మానుకోవాలి. ఉదయం 7 గంటల తర్వాత నడక మంచిది. బయటకు వెళ్లాల్సి వస్తే శరీరానికి వెచ్చదనం ఇచ్చే దుస్తులను ఒంటినిండా కప్పుకోవాలి. దీర్ఘకాలిక సమస్యలతో బాధపడే వారిలో చలికి రక్తనాళాలు కుచించుకుపోయి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. న్యూమోనియా, గొంతు ఇన్ఫెక్షన్లు త్వరగా వస్తాయి. జలుబు చేస్తే నాజల్ అలర్జీ చుక్కలు వేసుకోవడం మంచిది.

చిన్నారులు, గర్భిణులు మరీ జాగ్రత్త

ఈ చలికాలంలో చిన్నారులతో పాటు గర్భిణులు దినచర్యలో మరీ జాగ్రత్తలు పాటించాలి. శీతల పానీయాల జోలికి వెళ్లకూడదు. వీలైనంత పండ్ల రసాలను తీసుకోవాలి.

- గోరువెచ్చని నీరు, తేనె, నిమ్మరసం కలుపుకుని ఉదయాన్నే తాగాలి
- గ్రీన్ టీ రోజుకు మూడుసార్లు తాగొచ్చు.
- చలికాలంలో చిన్న పిల్లలకు ఉదయం 11 గంటల తరువాత స్నానం చేయించాలి.
- చంటి బిడ్డల తలకు నూనె, కళ్లకు కాటుక, ఉగ్గుపాలు వినియోగించవద్దు.



- దోమ తెరలను తప్పనిసరిగా వినియోగించాలి.
- తల స్నానం చేయించాక సాంబ్రాణి పొగ వేయవద్దు, అలా చేస్తే శ్వాసకోస వ్యాధులు వస్తాయి.
- గర్భిణులు 2800 క్యాలరీలు, బాలింతలు 3వేల క్యాలరీల ఆహారం తీసుకోవాలి. మునుగాకు కూరలు, క్యారెట్, పాల కూర, బంగాళదుంపలో తగినంత కాల్షియం లభిస్తుంది.



- పెరిగిన చలి తీవ్రత
- ఉదయాన్నే వీస్తున్న శీతలగాలులు
- వారం రోజులుగా తగ్గిన ఉష్ణోగ్రతలు
- బిక్కుబిక్కుమంటున్న కూలీలు, కార్మికులు
- చలి నుంచి కాపాడుకో వాలంటున్న నిపుణులు

చలి పంజా

ఎముకలు కొరుకుతున్న చలి.. ప్రజలు గజగజ వణుకుతున్నారు. ఉదయం 10 గంటలు దాటినా తగ్గని చలిగాలులు.. సాయంత్రం 5 దాటితే చాలు మళ్లీ వణుకు షురూ.. ఇలా వారంరోజులుగా ఉష్ణోగ్రతల్లో భారీ మార్పులు చోటు చేసుకోవడంతో రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది. ఇలాంటి సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి. చలి నుంచి రక్షణ పొందేందుకు తగు చర్యలు తీసుకోవాలి. శరీరాన్ని కాపాడుకోవాలి. ఆరోగ్యాన్ని రక్షించుకోవాలి. చలి.. దాని తీవ్రత..రక్షణ చర్యలు తదితరాలపై ప్రత్యేక కథనాలు..

మరుపురాని కాలం

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తే తెలంగాణ : చలిపంజాకు ఎవరూ మినహాయింపు కాదు. అందరికీ దాని ప్రభావం తప్పదు. కానీ దాన్ని ఎదుర్కొనే విధానంలోనే తేడాలుంటాయి. చలి ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో జనజీవనమే స్తంభించిపోతుంది. ఈ కాలం మరపురానిది. ఈ కాలంలో ఉదయాన్నే బయటికి వెళ్లాలంటే కండరాలు, చర్మం బిగుసుకపోతాయి. ఏ కాలంలో చేసిన పనులు మరచి పోవచ్చేమో కానీ శీతాకాలంలో చేసిన పనులు అస్సలే మరచిపోలేము. చలి ముదరుతున్నా కొద్దీ గ్రామీణ తెలుగు లోగిలి ఎంతో ఆకర్షణీయంగా తయారవుతుంది. మకర సంక్రాంతి ఆగమనమే అని చెప్పక తప్పదు. కొత్త పంట బండ్ల మీద ఇంట్లోని గాదెల వైపు పరుగులు తీస్తుంది. మంచు బిందువుల్లో తడిసిన ముద్ద బంతులు.. గుమ్మంలో ముత్యాల ముగ్గులు.. సూర్యుడిని, గ్రామీణుల్ని మేలుకొలిపే హరిదాసు పాటలు.. గంగిరెద్దుల ఆటలు.. బోగి మంటలు.. ఆనందపరిచే ఆటల పోటీలు.. కొన్నిచోట్ల కోడి పందేలు.. ఇలా ఎన్నింటినో మొదలైనవన్నీ శీతాకాలంలో తీసుకొచ్చే కొత్త అందాలు. గుండెలను, తనువును ఉదయం, సాయంత్రం వేళల్లో వణికించనా మన సంప్రదాయ బావుకతను ఇనుమడండింపజేసిదీ ఈ హేమంత రుతువులో వచ్చే చలికాలమే.

కోటులోనే కుంపటి..

మన దేశంలో శీతాకాలం గమ్మత్తుగా ఒక్కో ప్రాంతంతలో ఒక్కో రకంగా ఉంటుంది. చాలా ప్రాంతాల్లో మరీ ఎక్కువ కాలం ఉండదు. కాబట్టి చాలామంది ఈ కాలాన్ని ఆనందంగా గడపాలనుకుంటారు. రూమ్ హీటర్లు, ఎయిర్ కండీషన్ గదుల్లో నులి వెచ్చదనాన్ని కొనుక్కునే భాగ్యవంతులు కొందరైతే, మంచాల కింద కుంపటి వెలిగించుకొని, శాలువాలనూ, రగ్గుల్లోనూ వెచ్చదనాన్ని వెతుక్కునేవాళ్లు మరికొందరు.. అయితే చలి ఎక్కువగా ఉన్న కాశ్మీరీలు మాత్రం కాంగ్డీలను అక్కున చేర్చుకుంటారు. కాంగ్డీ లేందే ఇల్లు కదలరు. సరికాదా, దీన్ని తమ పక్కన పెట్టుకునే నిద్రపోతారట. సిల్కు టోపీ పెట్టుకొని, ఎంబ్రాయిడరీ కోటు వేసుకొని పెళ్లికి వెళ్లాలన్న కోటులోపల వెచ్చదనాన్ని అందించే కాంగ్డీ తోడుండాల్సిందే. మహిళలు అయితే షాల్ కప్పుకొని లోపల దీన్ని పట్టుకుంటారట. ఇంతకీ ఈ కాంగ్డీ ఎమిటంటే వీలుగా ఉండే ఓ చిన్న ఎదురు బుట్టలో మట్టి కుండను ఉంచి అందులో బొగ్గు, బూడిద వేసి వెలిగిస్తారు. ఇది చాలా సేపు రగులుతూ వెచ్చదనాన్ని ఇస్తుంది. వంకర్లు పోతున్న వేళ్లను కాంగ్డీ మీద పెట్టి సరిచేసుకుంటారట! చలి బాధితులు.

చలి.. విశేషాలు..

- అంతరిక్షంలో మృత నక్షత్రం నుంచి వెలువడిన వాయువుల నుంచి, ధూళి నుంచి ఏర్పడిన నెబ్యులాను విశ్వంలోకెల్లా అతి చల్లని ప్రాంతంగా గుర్తించారు. అక్కడ ఎప్పుడూ మైనస్ 272 సెంటీగ్రేడు డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది.
- అంటార్కిటికాలోని ఓస్లోక్‌లో చరిత్రలోనే అతి తక్కువ ఉష్ణోగ్రత ఉంటుంది. ఇక్కడ 1983 జులై 21న మైనస్ 89.4 డిగ్రీల సెంటీగ్రేడ్ రికార్డయింది. అంటే సాధారణ ఉష్ణోగ్రత కన్నా సుమారు 100 డిగ్రీల సెంటీగ్రేడ్ తక్కువన్నమాట.
- ప్రపంచంలో కెల్ల నివాసిత శీతల ప్రాంతాల్లో రెండోది మన మంచుకొండల్లోనే ఉంది. అదే కాశ్మీర్‌లోని ద్రాస్. సుమారు 16 వేల మంది ముస్లింలు అక్కడ నివసిస్తున్నారు. మనదేశమంతటా వరుణిడి కటాక్షం కోసం పూజలు చేస్తే ద్రాస్ ప్రజలు మాత్రం సూర్యుడి కరుణాల కిరణాల కోసం ప్రార్థనలు చేస్తుంటారు. చలికాలంలో వీళ్లు మంచును కరిగించుకొని నీటిని తాగాల్సిందే. 1995లో మైనస్ 60 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు చేసుకొని సైబీరియాతో సై అంది.
- 1946 జనవరి 8న రాత్రి భాగ్యనగర వాసుల్ని చలి గజగజ వణికించింది. 400 సంవత్సరాల పైబడిన నగర చరిత్రలో బహుశా అదే అత్యంత శీతల రాత్రి కావచ్చు. ఆ రోజు 61 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.
- బ్రిటన్‌లో ఒక్కో కుటుంబం చలికాలంలో వెచ్చని గూటి కోసం తమ ఆదాయంలో 10 శాతం ఖర్చు పెడుతారట. అన్నింటా ముందున్న ఆ దేశంలో చలి కాలంలో వచ్చే వ్యాధుల వల్లే ఏటా వేల మంది చనిపోతుంటారని అంచనా.
- అల్లం, వెల్లుల్లి, మిరియాలు, దాల్చిన చెక్క, యాలకుల్లాంటివి రక్త ప్రసారాన్ని మెరుగుపరుస్తాయి. శరీరానికి కావాల్సిన వేడిని అందిసాయి.
- చలికాలంలో వచ్చే పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అయితే వీటిని చల్లటి పానీయాల రూపంలో కన్నా వేడి సూపుల ద్వారా తీసుకోవడం మంచిది.
- స్టీలు కన్నా కూడా ఉన్ని ధృడమైనదన్న విషయం మీకు తెలుసా అంటున్నారు వస్త్ర పరిశోధకులు. ఊలు అగ్ని నిరోధకంగా కూడా పనిచేస్తుంది.
- సముద్రం మధ్యలో ఉన్న అస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో చలి చాలా ఎక్కువ. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ఉన్నిలో 80 శాతం ఉన్ని ఆస్ట్రేలియా దేశమే ఉత్పత్తి చేస్తుంది. ఆ దేశంలో కేవలం ఉన్ని కోసమే 12 కోట్ల గొర్రెల్ని పెంచుతున్నారు. ఏటా ఈ దేశం మూడు లక్షల బేళ్ల ఊలును విక్రయిస్తుంది. ఏటా 78 కోట్ల 60 లక్షల కిలోల ఉన్నిని ఎగుమతి చేస్తోంది.



బహుపరాక్..!

- **చలి నుంచి రక్షణ పొందండి..**
- చలికి చర్మం పొడిబారుతుంది. దీంతో శరీరం బాగా బిగుతుగా ఉంటుంది. చలికి బాగా వణికిపోతాం. ద్విచక్రవాహనంపై వెళ్లే సమయంలో బాగా చలేస్తుంది. ఇలాంటప్పుడు స్కార్ఫ్, జర్కిన్, తలకు హెల్మెంట్, కాళ్లకు షూ, చేతులకు గ్లౌజులు వేసుకోవాలి.
- శరీరానికి లోషన్, మాయిశ్చరైజర్లు రాసుకోవడం వల్ల కోమలంగా మారుతుంది. గ్లిజరిన్, కొబ్బరి నూనె లాంటివి స్నానం చేసిన వెంటనే శరీరానికి రాసుకోవాలి.
- ఒంటికి గ్లిజరిన్ లాంటి సబ్బులు వాడాలి. సబ్బుతో శరీరాన్ని మొత్తం రుద్దకూడదు. పీహెచ్ 7కు తక్కువ ఉన్న సబ్బులు చర్మాన్ని రక్షిస్తాయి.
- వారానికోసారి, ఆలివ్ ఆయిల్, కొబ్బరి నూనెతో మసాజ్ చేసుకోవాలి. తరువాత తలస్నానం మేలు.
- గోరువెచ్చటి నీటితో స్నానం చేయాలి. ముందుగా వైట్ ప్యారాఫిన్, పెట్రోలియం జెల్లీ, లిక్విడ్ ప్యారాఫిన్ లాంటి మాయిశ్చరైజర్లు రాసుకుని స్నానం చేయడం మేలు.
- చలికి కళ్ల చుట్టూ దురద వచ్చే ప్రమాదం ఉంది. దీన్నుంచి రక్షించుకోవడానికి విటమిన్-ఇ క్రీమ్ రాయాలి.
- చలికి పెదాలు పగిలి రక్తాలు కారే ప్రమాదముంది. వ్యాజిలిన్, లిప్‌బామ్ లాంటివి రాయాలి.
- చలికాలంలో ఎగ్జిమా లాంటి చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదముంది. నీరు కారి పొక్కులు వస్తాయి. ఇలాంటప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.
- రాత్రివేళల్లో విధులు ముగించుకుని వెళ్లేవారు సింథటిక్, స్కిన్ ప్రొటెక్షన్ కోట్లను ధరించాలి. తలకు హెల్మెంట్, జర్కిన్లు, కాళ్లకు షూ ధరించాలి.
- చలిలో చిన్నపిల్లలను, వృద్ధులను తిప్పడం మంచిది కాదు. వీరు వెచ్చని దుస్తులు ధరించాలి.
- కొందరు చలికాలం కదా అని బకెట్ల కొద్దీ వేడి నీళ్లతో స్నానం చేస్తుంటారు. దీనివల్ల శరీరంపై ఉండే కణాలు చనిపోతాయి. చర్మం ముడుతలు బారుతుంది. ఫలితంగా వయసు మీద పడినట్లు కనిపిస్తుంది. అందుకే పది నిముషాలకంటే ఎక్కువ సేపు స్నానం చేయొద్దు. రోజూ పడుకునేటప్పుడు, నిద్ర లేవగానే మాయిశ్చరైజర్లు రాసుకోవడం మరువొద్దు.



గుండె సంబంధ బాధితులు.. జాగ్రత్తలు

గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారు చలికాలంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వీలైనంత వరకు చలిలో తిరగకుండా ఉండటం మంచిది. చలిలో గుండెపోటు, ఛాతీ నొప్పులు వచ్చే సూచనలు ఉన్నాయంటున్నారు ఫిజీషియన్లు. హృద్రోగంతో బాధపడేవారు సమయానికి మందులు వేసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. చలికి సైనస్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వీలైనంత వరకు సూర్యుడు కాస్త వెలుగులోకి వచ్చిన తరువాతే జాగింగ్, వ్యాయామం చేయడం మంచిది. సాయంత్రం వేళల్లో మరీ మంచిది. ఉదయాన ఇంట్లోనే యోగా చేయడం మేలు. రాత్రిపూట ప్రయాణించాల్సి వస్తే స్వెట్టర్, జర్కిన్, మంకీ క్యాప్ తప్పనిసరిగా ధరించాలి.





వృద్ధులు.. మీ ఆరోగ్యం కాపాడుకోండి..

- పెద్ద వయసు వారికి వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. దాంతో శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు అధికంగా వచ్చే అవకాశముంది. పొగతాగడం, మత్తు పానీయాలు తీసుకోకూడదు.
- శరీర ఆరోగ్యాన్ని బట్టి వారు సూర్యుడు వెలుగులోకి వచ్చాకే వ్యాయామం చేయాలి.
- చర్మానికి లోషన్స్ రాసుకోవాలి. లేదంటే చర్మం పూర్తిగా బిగుసుకుపోతుంది.
- వ్యాయామానికి ఒక్కరే వెళ్లకుండ ఒక్కరిని వెంట తీసుకెళ్లాలి.

ఆస్తమా రోగులు అప్రమత్తంగా ఉండాలి

- ఆస్తమా ఇబ్బంది ఉన్న వారు చలిగాలి వీచే సమయంలో ఆరుబయట తిరగరాదు. వ్యాధిని అదుపులో ఉంచే ఔషధాలను క్రమం తప్పకుండా వాడాలి.
- చల్లని పానీయాలు, ఐస్‌క్రీములు, చాక్లెట్లు తదితర వాటికి దూరంగా ఉండాలి.
- శరీరమంతా ఉలెన్ దుస్తులు కప్పుకోవాలి. ముఖ్యంగా మంకీ క్యాప్, స్కార్ఫ్ ధరించాలి..
- వేడి పదార్థాలే భుజించాలి.
- ఫ్యాన్ అధిక వేగంతో ఉండకూడదు.
- చలి బాగా ఉంటే రూమ్ హీటర్ వాడాలి.
- పడని ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి.
- దోమల కాయిల్స్ వాడటం మానేయాలి.
- నీరు వేడి చేసి చల్లార్చి తాగాలి.
- గోరువెచ్చని నీటితో స్నానం చేయడం మంచిది.

చక్కటి ఆహారంతో చలి దూరం

నీలగిరి : ఉష్ణోగ్రతలు తగ్గడంతో రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతోంది. ఇలాంటి సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా మనం తీసుకునే కొన్ని ఆహార పదార్థాలతో ఈ సమస్యలను అధిగమించివచ్చునని నిపుణులు చెబుతున్నారు. చలిని తట్టుకోవాలంటే మనం ఎలాంటి ఆహారం తీసుకోవాలో చూద్దాం.




పాలకూర : ఆకుకూరలు చలికాలంలో ఎంతో మేలు చేస్తాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. పాలకూర ఇనుము, కాల్షియం, సమృద్ధిగా లభిస్తాయి. ప్రతిరోజూ పాలకూరను ఉడికించి లేదా సూపు, రసం రూపంలో తీసుకుంటే ఎంతో మంచిది. ఎముకల పటిష్టానికి దోహదం చేస్తుంది. చలి నుంచి కొంత ఉపశమనం పొందవచ్చు.




దానిమ్మ : సకల పోషకాల నిధి దానిమ్మ. రక్తకణాల వృద్ధికి దోహదం చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజ లవణాలు, పాస్ఫరస్ లభిస్తాయి. ఇవి రోగనిరోధక శక్తి పెంచి శరీరం అనారోగ్యం బారిన పడకుండా కాపాడుతుంది.



డ్రైఫ్రూట్స్ : చలికాలంలో తప్పనిసరిగా తీసుకోవాలి. అన్నిరకాల డ్రైఫ్రూట్స్‌లో పోషకాలు మెండుగా ఉంటాయి. చలికాలంలో కావాల్సిన శక్తి వీటితో లభిస్తుంది. జీర్ణ శక్తిని అధికం చేస్తాయి. రక్తాన్ని బాగా శుద్ధి చేస్తాయి. డ్రైఫ్రూట్స్ సహజంగానైనా, ఆహారంలో భాగంగానైనా తీసుకోవచ్చు. ఇలా రోజువారీ ఆహారంలో పైన పేర్కొన్న ఆహార పదార్థాలను తీసుకుంటే చలికాలంలో వచ్చే వ్యాధులతో పాటు వెచ్చదనాన్ని పొందవచ్చు.





నువ్వులు : నువ్వులను తగినంత మోతాదులో తీసుకుంటే శరీరానికి చక్కని వేడి లభిస్తుంది. నువ్వుల్లో కాల్షియం, ఖనిజ లవణాలు, మాంగనీస్, ఇనుము, మెగ్నీషియం తదితర పోషకాలు సమద్దిగా లభిస్తాయి. భోజనం తర్వాత నువ్వులతో చేసిన పదార్థాలను తీసుకోవడంతో ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. నువ్వులు చర్మం పొడిబారకుండా ఎల్లప్పుడూ తేమగా ఉంచుతాయి.



చిలగడదుంపలు (మొరంగడ్డ) : ఇవి చక్కటి పోషకాహారం.ఈ దుంపలు శరీరానికి కావాల్సిన వేడిని అందిస్తాయి. పిల్లలు, వయోజనులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ దుంపల్లో ఉండే పీచు కార్బొహైడ్రేట్స్ విటమిన్-ఎ, సీతో ఖనిజ లవణాలు శరీరానికి అందిస్తాయి. మొరంగడ్డలను ఉడికించి కొద్దిగా ఉప్పు, మిర్యాల పొడి చల్లుకుని తింటే ఆ మజాయే వేరు. దీంతో చలికాలంలో ఎదురయ్యే సమస్యలను నివారించవచ్చు.



వేరుశెనగలు : వేరుశెనగల్లో విటమిన్-ఈ, బీ3 పుష్కలంగా ఉంటాయి. మోనో శాచ్యురేటెడ్ ఫ్యాట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండెకు మేలు చేస్తాయి. వేరుశెనగ గింజల్లో నూనె శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో తేమను పెంచి చర్మం పొడిబారకుండా కాపాడుతుంది.

శీతాకాలం.. జబ్బులతో ప్రమాదం

నేరేడుచర్ల : శీతాకాలం శరీరాన్ని వణికిస్తోంది. రోజురోజుకూ చలిపంజా విసురుతోంది. ఉదయం వేళల్లో మంచుకురుస్తూ సాయంత్రం సూర్యాస్తమయం తర్వాతా చలిగాలులు వీస్తున్నాయి. ఇక రాత్రి, తెల్లారే సమయాన బయటకు రాని పరిస్థితి. గత వారం రోజులుగా పెరిగిన చలితో వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. ముఖ్యంగా ఈ కాలంలో జలుబు చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధులతో ఇబ్బంది పడతారు. చర్మం పగుళ్లు (ఎగ్జిమా), డెర్మటైటీస్, చుండ్రు, పిటీరియా, సిస్ ఆల్బా, సోరియాసిస్, సిస్ ఆల్బా, సోరియాసిస్, ఫంగల్ ఇన్‌ఫెక్షన్, చిల్‌బ్లెయిన్స్ వంటి వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉంది. వృద్ధులు, చిన్నపిల్లల్లో శ్వాసకోస వ్యాధులు, న్యూమోనియా పెరుగుతోంది. ఇందుకు ప్రభుత్వ దవాఖానలకు వచ్చే బాధితుల సంఖ్యే నిదర్శనం, శీతాకాలం వ్యాధులతో చాలా మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారుల సలహాలు, సూచనలు..



తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- శ్వాసకోశ వ్యాధులతో బాధపడే పిల్లలకు తక్షణమే వైద్యం అందించాలి. లేదంటే తీవ్రత పెరిగి న్యుమోనియాగా మారుతుంది. ఇది ప్రాణాంతకం.
- శర్మ పొడిబారకుండా తగిన జాగ్రత్తలు, సూచనలు పాటించాలి.
- వృద్ధులు, పిల్లలు చలిలో తిరగకుండా చూసుకోవాలి.
- నీరు బాగా తాగాలి. విటమిన్ ఏ, సీ లభించే పండ్ల రసాలు తీసుకుంటే మంచిది.

జాగ్రత్త తీసుకుంటే మేలు



చలికాలంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి. జలుబుతో పాటు వివిధ రకాల జబ్బులు సోకే ప్రమాదముంది. ఈ కాలంలో చిన్న పిల్లలు, వృద్ధులు త్రీవ ఇబ్బందులు పడుతారు. అలాంటి వారు చలికి తట్టుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. తగు జాగ్రత్తలు పాటిస్తే ప్రతి ఒక్కరూ ఈ కాలంలో వ్యాధులకు దూరంగా ఉండవచ్చు.

– డాక్టర్ ఎం. గిరిధర్, యాదగిరిగుట్ట



అధిక మంచు.. ఆరోగ్యానికి ముప్పు

హుజూర్‌నగర్‌టౌన్ : ఇటీవల చలి మరింత పంజా విసురుతోంది. మంచుతో పట్టణాలే తడిసి ముద్దవుతుండగా ఇంకా దట్టమైన అడవులు విస్తరించిన ఉన్న గ్రామీణ ప్రాంతాలలో చలి తీవ్రత జనాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మంచే కదాని నిర్లక్ష్యం చేస్తే మన ఆరోగ్యంపైనే తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇలాంటి సమయంలోనే కాస్త జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులను మాత్రం ఈ శీతాకాలంలో కంటికి రెప్పలా కాపాడుకోవడం మంచిది.

జీవక్రియల్లో మార్పు

ఇతర ఋతువుల కంటే శీతాకాలం చాలా భిన్నంగా ఉంటుంది. ఉదయం 7 గంటలైనా సూర్యుడు కనిపించకపోవడం, సాయంత్రం 4 గంటలకే అస్తమిస్తాడు. ఆ తరువాత ఎముకలు కొరికే చలిగాలులతో శరీరంలోని జీవక్రియల్లో మార్పు సంతరించుకుంటుంది. తద్వారా జలుబు, జ్వరంతో పాటు ఇతర శరీర రుగ్మతలతో బాధపడాల్సి వస్తుంది.

గుండెల్లో పెట్టుకోవాలి

60 ఏళ్లు పైబడిన వృద్ధులు వేకువజామున కాలినడకను మానుకోవాలి. ఉదయం 7 గంటల తర్వాత నడక మంచిది. బయటకు వెళ్లాల్సి వస్తే శరీరానికి వెచ్చదనం ఇచ్చే దుస్తులను ఒంటినిండా కప్పుకోవాలి. దీర్ఘకాలిక సమస్యలతో బాధపడే వారిలో చలికి రక్తనాళాలు కుచించుకుపోయి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. న్యూమోనియా, గొంతు ఇన్ఫెక్షన్లు త్వరగా వస్తాయి. జలుబు చేస్తే నాజల్ అలర్జీ చుక్కలు వేసుకోవడం మంచిది.

చిన్నారులు, గర్భిణులు మరీ జాగ్రత్త

ఈ చలికాలంలో చిన్నారులతో పాటు గర్భిణులు దినచర్యలో మరీ జాగ్రత్తలు పాటించాలి. శీతల పానీయాల జోలికి వెళ్లకూడదు. వీలైనంత పండ్ల రసాలను తీసుకోవాలి.

- గోరువెచ్చని నీరు, తేనె, నిమ్మరసం కలుపుకుని ఉదయాన్నే తాగాలి
- గ్రీన్ టీ రోజుకు మూడుసార్లు తాగొచ్చు.
- చలికాలంలో చిన్న పిల్లలకు ఉదయం 11 గంటల తరువాత స్నానం చేయించాలి.
- చంటి బిడ్డల తలకు నూనె, కళ్లకు కాటుక, ఉగ్గుపాలు వినియోగించవద్దు.



- దోమ తెరలను తప్పనిసరిగా వినియోగించాలి.
- తల స్నానం చేయించాక సాంబ్రాణి పొగ వేయవద్దు, అలా చేస్తే శ్వాసకోస వ్యాధులు వస్తాయి.
- గర్భిణులు 2800 క్యాలరీలు, బాలింతలు 3వేల క్యాలరీల ఆహారం తీసుకోవాలి. మునుగాకు కూరలు, క్యారెట్, పాల కూర, బంగాళదుంపలో తగినంత కాల్షియం లభిస్తుంది.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

రేపటి నుండి
సూపర్- బాలాపూర్
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి
విమల్- బాలానగర్
శ్రీదేవి- చిలకలగూడ
అంబ- మెహదీపట్నం

చౌటుప్పల్

ntnews.com ntyadadri.com

ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ సహజం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట: ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం పల్లివాడ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు కంకణాల లక్ష్మారెడ్డి-రాణి ఉద్యోగ విరమణలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో విద్యాభ్యాసం పొంది, అదే పాఠశాలలో పదవీ విరమణ పొందడం అదృష్టమన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి సీఎం కేసీఆర్ కృషిచేయడంతో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఆణిముత్యాలుగా తయారు చేసే ఘనత కల్గి ఉన్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కక్కిరేని ఎల్లమ్మ విజయ్‌కుమార్, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు గుంగుల రాజిరెడ్డి, క్లస్టర్ హెడ్‌మాస్టర్ సురేశ్‌రెడ్డి, హెచ్‌ఎం కె.శ్రీనివాస్, వెంకటేశం, అనిల్, ఎంపీటీసీ చల్లా వెంకట్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ మేడి మల్లేశం, టీఆర్‌ఎస్ నాయకులు పూస బాలకిషన్, పోషబోయిన మల్లేశం, పూస బాలనర్సింహ, కంబంపాటి శ్రీనివాస్, బొడ్డు వెంకటేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

వస్తువుల తయారీ కళాత్మకం



విద్యార్థులు తయారుచేసిన బ్యాగులను చూస్తున్న ఎమ్మెల్యే వీరేశం

విద్యాభ్యాసంతో పాటు వస్తువుల తయారీ కళాత్మకమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. C.G.T. విద్యార్థులు O.J.T. (ఆన్ జాబ్ ట్రైనింగ్)లో భాగంగా తయారు చేసిన వివిధ రకాల వస్తువుల ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తాము నేర్చుకొన్న విద్యను వివిధ వస్తువులను కళాత్మకంగా తయారు చేసి ప్రదర్శించడం ప్రశంసనీయమన్నారు. ఎస్సై నాగన్న, సర్పంచ్ మొగులయ్య ప్రదర్శనను ప్రారంభించి, విద్యార్థులు, అధ్యాపకుల కృషిని అభినందిచారు. ప్రదర్శనలో పలు పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన వస్తువులను ఆయన తిలకించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తుమ్మల లక్ష్మారెడ్డి, లక్ష్మయ్య, అధ్యాపకులు శ్రీమతి సులోచన, నాగమణి, బండారు శ్రీనివాస్ రెడ్డి, కొత్త నాగేష్, శ్రీ రాంబాబు, శ్రీమతి ఆర్.మాధవి, హనీఫ్, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, శ్రీమతి మమత, అష్రఫ్, వెంకట్‌రెడ్డి, శ్రీనర్సింహారావు, పి.జానయ్య, సురేష్ రెడ్డి, సాయికుమార్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్ రూరల్ : నిరుపేదల సంక్షేమమే టీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎల్లగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని ఖైతాపురం గ్రామవాసి కొలుకులపల్లి యాదయ్యకు మంజూరైన రూ.20వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యంపట్ల సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. అర్హులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేస్తున్నారని ఆయన గుర్తుచేశారు. గత ప్రభుత్వాలు ఏనాడు పేద ప్రజల ఆరోగ్యం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం పార్టీలకతీతంగా ప్రభుత్వం చెక్కులను ఇస్తుందన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు తగరం వెంకటేశం పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడి

చౌటుప్పల్ రూరల్ : సేంద్రియ వ్యవసాయంతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఏవో అనురాధ అన్నారు. బుధవారం అల్లాపురం గ్రామంలో పరాంపరగత్ కృషి వికాస్ యోజన (పీకేవీవై) ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయం మీద రైతులకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆమె పాల్గొన్నారు. ఈ పథకంలో భాగంగా మంజూరైన వేపపండి, లైటు ట్రాప్స్, వర్మిబెడ్స్, జ్యూట్‌బ్యాగులను ఆమె రైతులకు పంపిణీ చేశారు. అనంతరం రసాయన ఎరువులవాడకం వల్ల కలుగు నష్టాలను రైతులకు ఆమె వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు రాజేశ్వరీ గాలయ్య, ఏఈవో పి.వెంకటేశ్, రైతులు పాల్గొన్నారు.



రైతులకు జ్యూట్‌బ్యాగులను పంపిణీ చేస్తున్న ఏవో

అనాథలకు 60 క్వింటాళ్ల బియ్యం పంపిణీ

చౌటుప్పల్, నమస్తేతెలంగాణ : మండల కేంద్రంలోని అనాథాశ్రమంలో ని అనాథలకు శ్రీశ్రీ జ్ఞానేశ్వరనందగిరి స్వామి సౌజన్యంతో హిందూ ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం 60 క్వింటాళ్ల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ప్రచార సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అనాథల శ్రేయస్సుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వలిశెట్టి లక్ష్మిశేఖర్, పోకల రామకృష్ణ, వలిశెట్టి శారద, మాధవి, ఆనంద్, శ్రీనివాస్, మల్లికార్జున్, ఎల్లయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు.



అనాథాశ్రమంలో పాల్గొన్న ప్రచార సమితి సభ్యులు

ప్రస్తుత సమావేశాల్లోనే బీసీ బిల్లు పెట్టాలి

సంస్థాన్‌నారాయణపురం : ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే బీసీ బిల్లును పెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో బుధవారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చేసుకొని జెండాలు మోసే కూలీలుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటులో 542 మంది సభ్యులుండగా అందులో 274 మంది బీసీ సభ్యులుండాలని కేవలం 82 మంది మాత్రమే ఉన్నారన్నారు.తెలంగాణలో 17 మందికి ఇద్దరు మాత్రమే ఎంపీలున్నారని అసెంబ్లీలో 119 మందికి 19 మంది మాత్రమే ఎమ్మెల్యేలున్నారన్నారు. మొదటి తెలంగాణ ఉద్యమంలో గాని, మలిదశ ఉద్యమంలోగాని బీసీలే మొదటి అమరులు అయినారని అన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు.వెంటనే పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టాని కేంద్రప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కాటేపల్లి వెంకటేశంగౌడ్, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు తాటికొండ విక్రంగౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీశ్‌పూసల, కార్యదర్శి ఇందురజక, యువజన సంఘం నాయకులు యాకేందర్, దూసరి వెంకటేశంగౌడ్, పాలకుర్ల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మోత్కూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వోన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. బుధవారం జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో 1995-96 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల సమ్మేళనంను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యార్థులు గత స్మృతులను నెమరు వెసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో మన్నె అంజయ్య, ఉపాధ్యాయులు జె. సత్తయ్య, యాదగిరి లక్ష్మి, పాపిరెడ్డి, గొల్లబోయిన అక్కుల్, డి. నర్సయ్య, రంగయ్య, ఎస్. వెంకట్‌రెడ్డి, కల్వల ప్రకాశ్‌రాయుడు, రాంరెడ్డి, సత్తిరెడ్డి,పూర్వ విద్యార్థులు జి. అయిలయ్య, డి. రత్నకుమార్, హన్మకొండ శ్రీనివాసచారి, గనగాని ఇందిర, రాంపాక లక్ష్మి, స్వామి, సుమతి, రాము, శ్రీనువాస్, లక్ష్మణాచారి, లక్ష్మారెడ్డి, పోచం వెంకన్న, సత్యనారాయణచారి, సునీత, సత్యలక్ష్మి, స్రవంతి, సుజాత, రమ, నాగరాజు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న 1995-96 బ్యాచ్ విద్యార్థులు

7న ఆయుతధర్మ దీక్ష

సంస్థాన్‌నారాయణపురం: గజ్వేల్‌లో ఈనెల 7న తెలంగాణ స్టేట్ కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయుతధర్మ దీక్ష వాల్ పోస్టర్‌ను బుధవారం మండల కేంద్రంలో ఎంపీపీ వాంకుడోతు బుజ్జీ, ఎంపీడీవో సరస్వతి ఆవిష్కరించారు. దీక్షకు మండలంలోని అధికారులు హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. వైస్ ఎంపీపీ ఎలిజాల రామచంద్రం,సర్పంచ్ దుబ్బాక భాస్కర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బుజ్జీ


ఘనంగా సావిత్రీబాయిపూలే జయంతి



సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేస్తున్న సర్పంచ్ భాస్కర్

సంస్థాన్‌నారాయణపురం: భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను మండలవ్యాప్తంగా పలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. లచ్చమ్మగూడం ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ దుబ్బాక భాస్కర్, హెచ్‌ఎం శశికుంట్ల రాజశేఖర్ సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అరాచకాలు, దురాలవాట్లు, బాల్యవివాహలకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత సావిత్రిబాయి పూలే అన్నారు. దేశంలోనే మొట్టమొదట పాఠశాలను ప్రారంభించిన ఘనత ఆమెకే దక్కుదుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్పన, పారిజాత, సత్యనారాయణ, జగన్, విద్యార్థులు పాల్గొన్నారు.

రామన్నపేట: ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని చెప్పిన సామాజిక మహిళ సావిత్రి బాయి పూలే అని ఎస్సై నాగన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని టీమాస్ ఫోరమ్ ఆధ్వర్యంలో రహదారి బంగ్లాలో సావిత్రిపూలే జయంతిని ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగన్న మాట్లాడుతూ అవమానాలు ఎదుర్కొని శూద్రులు, బహుజనులకు చదువు చెప్పిన చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అన్నారు. పలు కళాశాలలో, పాఠశాలలో ఆమె జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలోటీమాస్ మండల చైర్మన్ ఈర్లపాక మల్లయ్య, మండల కన్వీనర్ కూరేళ్ల నర్సింహాచారి, నాయకులు శంకరయ్య, చంద్రయ్య, జెల్లాల పెంటయ్య, హనుమంతు, నగేశ్, వెంకటేశం, ముత్తయ్య, నరేశ్, శ్రీకాంత్, ఉదయ్ హాజరైయ్యారు.



వేడుకల్లో పాల్గొన్న ఎస్సై నాగన్న, నాయకులు

కార్యకర్తలే పార్టీకి ప్రాణం

మోటకొండూర్: యువజన కార్యకర్తలే పార్టీకి వెన్నుముక లాంటి వారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ యువజన మోర్చా నియోజక వర్గ కోర్ కమిటి సమావేశం దయ్యాల కుమార్ స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. పార్టీలో యువతను భాగస్వామయ్యం చేయాలన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో యువతకు సముచ్చిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఆలేరు నియోజక వర్గ కన్వీనర్ కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి జంపాల శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి శ్యామ్ సుందర్, కుండే సంపత్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఏకు అంజయ్‌రెడ్డి, ఆలేరు నియోజక వర్గ కో-కన్వీనర్‌లు కుల్ల సిద్దులు, ఎరుకల చైతన్య, స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ నాతి బిక్షపతి, బీజేపీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, బొట్ల శ్రీనివాస్, వివిధ బీజేవైఎం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేస్తే ఉన్నతస్థాయికి



ఎస్సై అశోక్‌కుమార్ సన్మానించిన ఏసీపీ శ్రీనివాసాచార్యులు, సిబ్బంది

యాదగిరి గుట్ట ఏసీపీ సముద్రాల శ్రీనివాసాచార్యులు

మోటకొండూర్: సమర్థంగా పనిచేసేవారికి సముచిత స్థానం దక్కుతుందని యాదగిరి గుట్ట ఏసీపీ సముద్రాల శ్రీనివాసాచార్యులు అన్నారు. ఇంటెలిజెన్స్ విభాగంలో సీఐగా పదోన్నతి పొందిన ఎస్సై అశోక్‌కుమార్ వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటైన మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్సై అశోక్‌కుమార్ చేసిన కృషి అభినందనీయమన్నారు. ఆయన మరిన్ని ఉన్నత పదువులను ఆదిరోహించాలని ఆకాంక్షించారు. పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కొరతను అధిగమించి నూతన స్టేషన్ భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యాదగిరిగుట్ట సీఐ ఏ ఆంజనేయులు మాట్లాడుతూ ఎస్సై అశోక్‌కుమార్ త్వరలో ఇదే ప్రాంతానికే సీఐగా రావాలని ఆకాంక్షించారు. అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, వివిధ మండలాల ఎస్సైలు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) ఎస్సై యాదగిరిగౌడ్, ఆలేరు ఎస్సై నర్సింహులు, తుర్కపల్లి ఎస్సై వెంకటయ్య, యాదగిరిగుట్ట ఎస్సై నాగిరెడ్డి, తహసీల్దార్ బి కృష్ణమూర్తి, మండల వైద్యాధికారి రాజేందర్, ఎంపీటీసీలు ఏనుగు అంజిరెడ్డి, పచ్చిమట్ల మదార్‌గౌడ్, దిలావర్‌పూర్ సర్పంచ్ సీస బాలరాజుగౌడ్, ఇక్కుర్తి సర్పంచ్ గవ్వల లత, మాటూరు సర్పంచ్ బైరపాక యాదయ్య, చిన్న కందుకూరు సర్పంచ్ పాండు, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దూదిపాళ్ల రవీందర్‌రెడ్డి, ఎగ్గిడి బాలయ్య, కొంతం మోహన్‌రెడ్డి, పైళ్ల సత్యనారాయణరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ భూమండ్ల ఐలయ్య, గ్రామ కో ఆర్డినేటర్ రాణువ నర్సింహారావు, టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు సూదగాని రాందాస్ గౌడ్, ఏనుగు నాగిరెడ్డి, టీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు బబ్బూరి రమేష్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు ఎండీ బురాన్, యాత్ర స్వచ్ఛంద సంస్థ డైరక్టర్ శివలింగం, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, యాదయ్య, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొమురయ్య, ఐలయ్యగౌడ్, మొగులయ్య, ఏఎసై నర్సింహారావు, కానిస్టేబుల్ చంద్రమౌళి, రాజు, శంషొద్దీన్, శ్రీరాములు, గణేశ్, డ్రైవర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి



జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఐవీఎఫ్ నాయకులు

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం చెర్వుగట్టు జడల రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా డైరెక్టర్లుగా ఎంపికైన ఆర్యవైశ్య నాయకులను ఐవీఎఫ్ జిల్లా నాయకులు పాల్గొని ఘనంగా సన్మానించారు. ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి వంగపల్లి అంజయ్య గుప్తా, జిల్లా ఉపాధ్యక్షుడు లెంకలపల్లి శ్రీనివాస్, పంతంగి శేఖర్ జడల రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలుచేసి మొక్కు తీర్చుకున్నారు. నూతన పాలకవర్గంలో నియమితులైన ఆర్యవైశ్యుల డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గ కమిటీల్లో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యతనిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాల అభివృద్ధితోనే లోకంలో శాంతి, సౌఖ్యం వెల్లివిరుస్తాయని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎల్.వి కుమార్, యాదగిరిగుట్ట మండల కమిటీ అధ్యక్షుడు కె.రవిందర్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సీఐ బీసన్న

రాజాపేట: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సీఐ బీసన్న అన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో టైడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించిన రాజాపేట మండల కేంద్రంలోని మాంటిసోరి పాఠశాల విద్యార్థులకు బుధవారం ఆయన బహుమతులు అందజేశారు. అనంతరం క్రీడల్లో రాణించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం సీఐగా పదోన్నతి పొందిన బీసన్నను పాఠశాల అధ్యాపక బృందం సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జోసఫ్ నిడమనాల్, ప్రధానోపాధ్యాయులు సిద్దులు, ఉపాధ్యాయులు రవి, శాంతి, రమాదేవి, రాజేశ్వరి, శోభ, రంజన తదితరులు పాల్గొన్నారు.

ధర్మదీక్షను విజయవంతం చేయండి

ఆత్మకూరు(ఎం): ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ ఈ నెల 7న గజ్వేల్‌లో చేపట్టే ఆయుత ధర్మ దీక్షను విజయవంతం చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్మ దీక్ష ప్రచార వాల్ పోస్టర్లను విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జూలూరి నర్సింహ్మా, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.భాస్కర్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకన్న, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం మండలఅధ్యక్ష, కార్యదర్శులు అశోక్, కనకయ్యతో పాటు రవి, శ్రీను, సోమయ్య, కరుణాకర్, నాగమల్లు, ప్రభాకర్, వజిర్ పాష, రంజాన్, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సాయం



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రమోద్‌సింగ్

రాజాపేట: ఆనారోగ్యంతో మృతిచెందిన వ్యక్తి దహన సంస్కారాలకు టీఆర్ఎస్ నాయకుడు ఠాకూర్ ప్రమోద్‌సింగ్ ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని జాలకు చెందిన గుండాల రాములు(52) కొంతకాలంగా ఆనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులను ప్రమోద్‌సింగ్ పరామర్శించి దహన సంస్కారాల నిమిత్తం రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కొండం మహేందర్‌రెడ్డి, పారుపల్లి సత్తిరెడ్డి, కొన్యాల నర్సింహారెడ్డి, డాక్టర్ రాంచందర్, ఠాకూర్ బీకంసింగ్, గుర్రాల సాయి మల్లయ్య, గుండాల నాగయ్య తదితరులున్నారు.

పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి
- తడి, పొడి చెత్త డబ్బాల పంపిణీ



వ్యాపార సముదాయాల నిర్వాహకులకు తడి, పొడి చెత్త డబ్బాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి

భువనగిరి టౌన్ : పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత ప్రతి ఒక్కరిదని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని గంజ్‌లో వ్యాపార సముదాయాల నిర్వాహకులకు వారు బుధవారం తడి, పొడి చెత్త డబ్బాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార సముదాయాల నిర్వాహకులు చెత్తను రోడ్లపై పడవేయవద్దని చెప్పారు. పట్టణాన్ని ఇప్పటికే ఓడీఎఫ్ పట్టణంగా గుర్తించారని చెప్పిన ఆయన స్వచ్ఛ సర్వేక్షన్‌లో పట్టణాన్ని ప్రథమ స్థానంలో నిలపాలన్నారు.

పారిశుధ్య కార్మికులకు స్వెటర్లు పంపిణీ..

మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఎమ్మెల్సీతో కలిసి స్వెటర్లు, ఆఫ్రాన్లు, గమ్‌బూట్లు, గ్లౌజులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. అందులో భాగంగానే సొంత ఖర్చుతో కార్మికులకు ఇన్సూరెన్స్‌లు చేయించినట్లు గుర్తు చేశారు. చైర్‌పర్సన్ సుర్వి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బర్రె మహాలక్ష్మిరమేశ్, కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోమారి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పోలిశెట్టి అనిల్‌కుమార్, కుక్కదూవు లతశ్రీ, లయిఖ్ అహ్మద్, ఫతే మహ్మద్, కిరణ్ కుమార్, నువ్వుల ప్రసన్న, తాడూరి భిక్షపతి, వెల్దుర్తి రఘునాథ్, పట్నం రోజా, తాడూరి భిక్షపతి, నాయకులు కొల్పుల అమరేందర్, ఎనబోయిన జహంగీర్, సుర్వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు స్వెటర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే..

పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు

జాగ్రత్తలు తీసుకోవాలి



చిన్నారుల తల్లిదండ్రులకు పోష్టికాహారం అందజేస్తున్న డిప్యూటీ జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్

వలిగొండ: చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని చౌటుప్పల్ డిప్యూటీ జిల్లా ఆరోగ్య వైద్యాధికారి సీహెచ్ చంద్రశేఖర్, వేముల ఆరోగ్య కేంద్ర పర్యవేక్షకుడు నాశబోయిన నర్సింహా అన్నారు. బుధవారం మండలంలోని అర్రూర్, వెలువర్తి ఆరోగ్య ఉప కేంద్రాల్లో హెల్త్‌బేబీ షో(ఆరోగ్య చిన్నారి) పోటీల్లో కార్యక్రమానికి వారు హాజరై తల్లిదండ్రులకు చిన్నారుల ఆరోగ్య పర్యవేక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అర్రూర్ సర్పంచ్ గౌడుగు లతానర్సింహ, వెలువర్తి ఎంపీటీసీ గుండు శేఖర్, వైద్య సిబ్బంది అశోక్, సైదమ్మ, బాల థెరిస్సా, శోభారాణి, సాలమ్మ, జానికిరాములు, సత్తయ్య, ఆశాకార్యకర్తలు,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీవాణి



బీబీనగర్ : బీబీనగర్ ఎంపీడీవోగా ఉప్పుల శ్రీవాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పోచంపల్లి మండలం పెద్దగూడెంకు చెందిన శ్రీవాణి గ్రూప్-2లో ఉత్తీర్ణత సాధించి బీబీనగర్ ఎంపీడీవోగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూస్తానన్నారు. ఈ సందర్భంగా శ్రీవాణికి ఎంపీపీ గోళి ప్రణీతా పింగళ్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి సారిక, మండల పరిషత్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఎంపీపీ వెంకటేశ్‌యాదవ్‌కు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పరామర్శ



వెంకటేశ్‌యాదవ్‌ను అడిగి వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి

భువనగిరిరూరల్ : మండలంలోని పగిడిపల్లి గ్రామానికి చెందిన ఎంపీపీ తోటకూరి వెంకటేశ్‌యాదవ్ ఇల్లు షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైన విషయం విధితమే. కాగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి క్రిష్ణారెడ్డి బుదవారం ఘటన స్థలాన్ని సందర్శించి ఎంపీపీని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా సహకారం అందేలా కృషి చేస్తామన్నారు. వారి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, చందుపట్ల వెంకటేశ్వర్‌రావు, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు సుబ్బూరు బీరుమల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీ మోడెపు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణగౌడ్, నాయకులు చందుపట్ల రాజేశ్వర్‌రావు, జనగాం పాండు, సిలువేరు యేసు, సిద్ధుల పద్మ, కుతాడి సురేశ్, వల్లపు విజయ్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉన్నారు.

దేవాలయాలకు బస్సు సౌకర్యం



సుంకిశాలలో బస్సును ప్రారంభిస్తున్న డిపో మేనేజర్ కిషన్‌రావు, సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి

వలిగొండ: మండలంలోని సుంకిశాల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి, వెంకటాపురం మత్స్యగిరి లక్ష్మినరసింహ స్వామి ఆలయ సందర్శనార్థం బస్సు సౌకర్యం కల్పించారు. ప్రవాస భారతీయుడు పైళ్ల మల్లారెడ్డి, సాధన దంపతుల చొరవతో యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో వారు బస్సులు ఏర్పాటు చేశారు. బుధవారం సుంకిశాల వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద బస్సును డిపో మేనేజర్ కిషన్‌రావు, సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి దత్తత దేవాలయమైన సుంకిశాల వేంకటేశ్వరస్వామి, మత్స్యగిరి లక్ష్మీనరసింహ్వామి దేవాలయాలకు ప్రతి రోజు బస్సు సౌకర్యం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఆనంద్‌కుమార్‌రెడ్డి, బొక్క బుచ్చిరెడ్డి, గుమ్మి సాయిరెడ్డి, చెరుకు శివయ్య, మంగ జగన్, కొండె కిష్టయ్య, బాలకృష్ణారెడ్డి, గుర్రం సత్తిరెడ్డి పాల్గొన్నారు. సుంకిశాల వేంకటేశ్వరస్వామి దేవాలయం నుంచి మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి ఏర్పాటు చేసిన బస్సును ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి , ఈవో గుత్తామనోహర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవీందర్, భాషయ్య తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి



బడి బయట ఉన్న చిన్నారులతో బొక్క రాంబాయి

భువనగిరి టౌన్ : బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొక్క రాంబాయి అన్నారు. పట్టణంలోని సింగన్నగూడెం సమీపంలోని గుడిసెల్లో జీవనం కొనసాగిస్తున్న వలస కార్మికుల కుటుంబాలకు చెందిన 13 మంది బడి బయట ఉన్న చిన్నారులను బుధవారం ఆమె గుర్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ భవిష్యత్ చిన్నారులపైనే ఆధారపడి ఉందన్నారు. బడీడు పిల్లలను బడికి పంపించకపోవడం దారుణమన్న ఆమె ప్రభుత్వం బడి బయట ఉన్న చిన్నారులను బడిలో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. చిన్నారుల హక్కులను కాలరాస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం వారిని సింగన్నగూడెం ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు

2018 క్యాలెండర్ ఆవిష్కరణ

వలిగొండ: మండలంలోని వెంకటాపురం పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి, ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు వరుగంటి స్వామి, మద్దెల ధనంజయ్య, తుమ్మల సంతోష, డాక్టర్ రవీందర్, స్వామి, ఆశయ్య, శంకరయ్య పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

మండలంలోని వెలువర్తి సర్పంచ్ మల్లం శ్రీనివాస్ గౌడ్, మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట తుర్కపల్లి నాయకులు పెద్ద మేతిరి ఎల్లయ్య ఉన్నారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి

నేడు వలిగొండకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

వలిగొండ: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణాలను లబ్ధిదారులకు అందజేసేందుకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గురువారం మండలానికి రానున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం భాస్కర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఈ కార్యక్రమం ఉంటుందని, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజురుకావాలని పేర్కొన్నారు.

శీతాకాల సేవా శిబిరాలు ప్రారంభం

వలిగొండ: మండలంలోని నాతాల్లగూడెం, అక్కంపల్లి గ్రామాల్లో శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ బాలుర, బాలికల యూనిట్ ల ఆధ్వర్యంలో శీతాకాల సేవా శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి రవీంద్రప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శీతాకాల సేవా శిబిరాలు వారం రోజుల ఆయా గ్రామాల్లోనే కొనసాగుతాయని శిబిరాల్లో పచ్చదనం, పరిశుభ్రత, అంటువ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారులు సంగీత, విజయ్‌కుమార్, మంగ్యానాయక్, శ్యామ్ సుందర్, మురళి, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవీంద్రప్రసాద్

ఘనంగా సావిత్రీబాయిపూలే జయంతి



భువనగిరిఅర్బన్: రహదారిబంగ్లాలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరిఅర్బన్: సమాజాభివృద్ధికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని రహదారిబంగ్లా, మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో వారు పాల్గొని ఆమె చిత్రటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ సుర్వి లావణ్య, కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు కొల్పుల అమరేందర్, ఆకుల ఆంజనేయులు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోమారి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పోలిశెట్టి అనిల్‌కుమార్, ఏవీ కిరణ్‌కుమార్, లయిఖ్‌అహ్మద్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవధ్యక్షుడు గొట్టిముక్కల బాబురావు, చందుపట్ల వెంకటేశ్వర్‌రావు, వైస్ చైర్‌పర్సన్ మహలక్ష్మి, అతికం లక్ష్మీనారాయణ, సిద్ధుల పద్మ, చంద్రయ్య, వేణు, ఎంబీసీ జిల్లా అధ్యక్షుడు కొత్త బాలరాజు, మాటూరి అశోక్ పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, లంబాడి హక్కుల ఐక్య వేదిక జిల్లా మహిళా చైర్‌పర్సన్ లక్ష్మి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి స్వామి సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి..

భువనగిరి టౌన్ : విద్యార్థులు మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని ట్రైనీ ఐఏఎస్ ఆలె ప్రియాంక అన్నారు. కృష్ణవేణి పాఠశాల ఆధ్వర్యంలో పట్టణంలోని సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో బుధవారం నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతిలో ఆమె పాల్గొని మాట్లాడారు. సావిత్రిబాయి పూలే చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. అంతకు ముందు ఆమె సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యశ్రీనివాస్ గౌడ్, పాఠశాల కరస్పాండెంట్ రఘువెంకట సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో..

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వనం యశ్వంత్ ఆధ్వర్యంలో సావిత్రీబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యమంలో ప్రధానోపాధ్యాయురాలు శిరీష, కర్నాటి గణేశ్, సూరపల్లి రాము, భరత్, సంతోశ్, ప్రవీణ్, భానుచందర్, క్రాంతి, హరిశంకర్, సుధాకర్, నరేందర్, గంజి యుగేందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

ఘన నివాళి

అనాజిపురంలో..

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజిపురంలో ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు గునుగుంట్ల కల్పన ఆధ్వర్యంలో సావిత్రీబాయి చిత్రపటానికి పూ నివాళులర్పించారు. కార్యక్రమంలో మహిళా నాయకులు మహ్మద్ నజిమా, వంజరి వనజ, జానకి, సువర్ణ, కల్పన పాల్గొన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో..

వలిగొండ: మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతి నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి సర్పంచ్ పబ్బు ఉపేందర్‌బోస్, ఎస్సై ఇద్రిస్‌అలీ, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, ఎంపీటీసీ ఐటిపాముల జ్యోతీసత్యనారాయణ తదితరులు నివాళులర్పించారు. కార్యక్రమంలో నేతలు పబ్బు స్వామి, నానంచర్ల రమేశ్, ఐటిపాముల ప్రభాకర్, పబ్బు శివ, కందుల విజయ, మల్లేశ్, రాగీర్ మల్లేశం, ఆజాం, మహేందర్, దిలీప్, వెంకటేశ్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మారోజు అనిల్‌కుమార్ నివాళులర్పించారు. కార్యక్రమంలో పవిత్రాత్మ ప్రిన్సిపల్ సిస్టర్ సిలోమీన, దిలీప్, రమేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి టౌన్ : నివాళులర్పిస్తున్న ట్రైనీ ఐఏఎస్ ఆలె ప్రియాంక



భువనగిరిరూరల్ : అనాజిపురంలో నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకులు

పూర్ణత్వం గురువులతోనే సాధ్యం




భువనగిరిరూరల్ : శిష్యులకు పూర్ణత్వం సిద్ధించాలంటే గురువులతోనే సాధ్యమవుతుందని సిద్ధ గురు రమణానంద మహర్షి అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలోని శివశక్తి అనుగ్రహ మహాపీఠంలో నిర్వహిస్తున్న షిరిడీ సాయి శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆయన భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్య కార్యాలు, దైవ కార్యాలు చేస్తూ ఉంటే పుణ్యం సిద్ధిస్తుందన్నారు. ప్రతి వ్యక్తి తన జీవిత కాలంలో పుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. మనిషి జీవితంలో పాప పుణ్యాలు, కర్మల ఆధారంగానే జరుగుతాయన్నారు. అనంతరం ధార్మిక సేవా కార్యక్రమాల్లో భాగంగా 100 మంది నిరుపేదులకు పరుపులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులు మహర్షిని గజమాలతో సత్కరించారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

వలిగొండ: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో బుధవారం పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీడీవో విజయ్‌నాయక్, తహసీల్దార్ బీంపాక యాదయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి విజయ్‌రావు, పీఆర్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర బాధ్యులు రాజేశ్వర్, పీఆర్‌టీయూ సయ్యద్‌ఖాన్, సత్యనారాయణ, యాదయ్య, సైదిరెడ్డి, సోమ్లనాయక్, సమ్మద్, కోటేశ్వర్‌రావు, రామకృష్ణ పాల్గొన్నారు.


ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ధర్నా



భువనగిరిరూరల్ : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని టీఎస్ ఎమ్మార్పీస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు చిలుకమారి గణేశ్‌మాదిగ అన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాల హక్కుల సాధన కోసం బుధవారం టీఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ అనితారామచంద్రన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీస్ నాయకులు కందుల రామన్, కొమ్ము ప్రకాశ్, రంగపురం స్వామి, రాములు, శ్రీనివాస్, గ్యార నరేశ్, చింతల శంకర్, క్యాసగల్ల రమేశ్, సుర్పంగ సుగుణ, ఇటిక్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్పీకర్ మధుసూదనాచారి, మంత్రి జగదీశ్‌రెడ్డికి నేతల శుభాకాంక్షలు





భదాన్‌పోచంపల్లి : శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి మండల పరిధిలోని దోతిగూడెం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుమ్మి నరేందర్‌రెడ్డి, తదితరులు బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ



అయ్యప్పస్వామి మహాపడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి

బీబీనగర్ : మండలంలోని చిన్నరావులపల్లిలో అయ్యప్పస్వామి మహాపడిపూజను బుధవారం ఘనంగా నిర్వహించారు. ము ందుగా అయ్యప్పస్వామికి పంచామృతంతో పాటు పూలు, పండ్లతో అభిషేకం చేశారు. స్వామివారికి విశేషాలంకరణ చేసి మహాపడిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ రేణుక శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీశైలం, నాయకులు సోమశంకర్, ప్రభాకర్, శ్రీశైలం, నరహరి, గురుస్వాములు శివుడు, శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నాగారం అంజయ్య జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరిఅర్బన్: పట్టణంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగారం అంజయ్య జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, జిల్లా నాయకులు కొల్పుల అమరేందర్, నాయకులు పోలిశెట్టి అనీల్‌కుమార్, జనగాం పాండు, చిందం మల్లిఖార్జున్, సింగిరెడ్డి నర్సిరెడ్డి, కంచనపల్లి నర్సింగ్‌రావు, సిల్వేరు యేసు, సత్తనారాయణ పాల్గొన్నారు.

అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

భువనగిరి టౌన్ : ఎస్సీ వర్గీకరణపై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న అన్నారు. పట్టణంలోని జగ్జీవన్‌రాం చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉపవాస దీక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నల్ల చంద్రస్వామి, దుబ్బ రామకృష్ణ, ఇటుకల దేవేందర్, దర్గాయి హరిప్రసాద్, బండారి శివశంకర్, కొల్లూరి రాజు, దండు నరేశ్, దర్గాయి దేవేందర్, నారికడప మధు, మంద శివ, ఎర్ర మహేశ్, కోట కరుణాకర్, బొట్టు రాజశేఖర్, ముత్యాల సాయి పాల్గొన్నారు.

ముగిసిన అధ్యయనోత్సవాలు



స్వామివారికి పూజలు చేస్తున్న అర్చకుడు

- మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- స్వామివారి వైభవాన్ని వివరించిన ప్రధానార్చకుడు నల్లందీగళ్ లక్ష్మీనరసింహా చార్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, నమస్తేతెలంగాణ : ఆళ్వారుల వైభవాన్ని కీర్తిస్తూ భక్తితత్వానికి ఆలంబనగా నిలిచే విధంగా అధ్యయనోత్సవాలను యాదాద్రిలో ఆరు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం శ్రీవారిని శ్రీలక్ష్మీనరసింహుడిగా అలంకరించి తిరువీధుల్లో ఊరేగించారు. శ్రీలక్ష్మీనరసింహుడి అలంకార సేవతో ఆరు రోజుల ఉత్సవాలు ముగిశాయి. ఒక వైపు పారాయణాలు.. మరో వైపు ధనుర్మాసోత్సవం సందర్భంగా రెండు పూటలా పాశుర పఠనంతో యాదాద్రిలో ఆధ్యాత్మికశోభ అలుముకుంది. తిరువీధి సేవలో, ఆలయంలో ప్రబంధపారాయణీకులు పారాయణాలు గావించారు. భక్తులు దర్శించుకుంటుండగా శ్రీవారి సేవ ముందుకు కొనసాగింది. అశేష సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. దశావతరాల్లో నాలుగో అవతారం శ్రీనృసింహ అవతారం. తన భక్తుడైన ప్రహ్లాదుడి మాటను సత్యం చేయడానికి లక్ష్మీదేవి సంకల్పాన్ని నెరవేర్చేందుకు బ్రహ్మాదిదేవతల దుఃఖాన్ని తొలగించేందుకు తన అంతరవ్యాప్తిని ప్రకటించేందుకు ఆవిర్భవించినదే నృసింహ అవతారమని ప్రధానార్చకుడు నల్లందీగళ్ లక్ష్మీనరసింహాచార్యులు వివరించారు. చైతన్యంతో పాటు ముక్తిని అందించేందుకు.. ధర్మ రక్షణకు మరెన్నో అద్భుతమైన లీలలను ప్రదర్శించడం ద్వారా శ్రీనృసింహుడు తనకు తానే సాటిగా నిలిచాడన్నారు. యాదార్షి తపఫలానికి పంచారూపములను ధరించిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారు భక్తజన రక్షకుడని చెప్పారు. స్వయంభూ నరసింహ అలంకార సేవలో శ్రీస్వామి వారిని దర్శించి భక్తులు తరించారు.

స్నప్న తిరుమంజన మహోత్సవం

పంచామృతాలతో సర్వవిధ మాలిన్యములను తొలగించి పంచామృతమయమైన భగవంతుడి అనుగ్రహం భక్తులకు కల్పించేందుకు ఆలయంలో బుధవారం సాయంత్రం ఉత్సవమూర్తులకు తిరుమంజన స్నన్నము నిర్వహించారు. ఉత్సవాలకు విచ్చేసిన పారాయణికులకు ఆలయ మర్యాదలతో ఘనంగా సన్మానించారు. అనువంశిక ధర్మకర్త బీ. నర్సింహమూర్తి, ఆలయ ఈవో గీత, ఏఈవోలు దోర్బల భాస్కర్, ఆకునూరి చంద్రశేఖర్, గజ్వేల్ రఘు, స్థానాచార్యుడు రాఘవాచార్యులు, ఉప ప్రధానార్చకుడు చింతపట్ల రంగాచార్యులు, ముఖ్య అర్చకుడు మంగళగిరిమూర్తి తదితరులు పాల్గొన్నారు. దివ్య ప్రబంధ తిరువాయిముడి పారాయణికులు నల్లదీగ శ్రీనివాసాచార్యులు, నల్లన్‌దీగల్ కొండమాచార్యులు, నల్గొండ శ్రీనివాసాచార్యులు, నాలాయిరం పారాయణం స్వాములను సన్మానించారు.

మిషన్ భగీరథ పనులు వేగవంతం

యాదాద్రిభువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : జిల్లాలో మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. కలెక్టర్ బుధవారం తన చాంబర్‌లో మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి అంతర్గత పైపులైను పనులు, ట్యాంకుల నిర్మాణ పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 354 హాబిటేషన్లకు గాను 207 గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అంతర్గత పైపులైన్ పనులను ఫిబ్రవరిలోగా పూర్తి చేయాలన్నారు. రాజాపేట, వలిగొండ, బొమ్మలరామారం, తుర్కపల్లి, పోచంపల్లి మండలాల్లో మిగిలిపోయిన పనులను జనవరి 26లోగా పూర్తి చేయాలన్నారు. 45 వేల గృహాలకు సంబంధించి అంతర్గత పైపులైన్ పనులు మిగిలి ఉన్నందున వారానికి 5 వేల కనెక్షన్ల చొప్పున పనులు నిర్ధారించుకుని 7 వారాల్లో పూర్తి చేయాలన్నారు. ఇందుకు గాను జనవరి 26లోగా 100 టీంలను అదనంగా వినియోగించుకుని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. 343 ట్యాంకుల నిర్మాణం చేపట్టగా.. 242 పూర్తయ్యాయని, మిగిలిన ట్యాంకు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. అసంపూర్తి పనులను సంక్రాంతిలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి యాదగిరిగుట్ట పర్యటన నేపథ్యంలో ఆదేశించిన విధంగా గుట్ట పైభాగాన, బస్టాండు సమీపంలో భక్తులు, యాత్రికుల సౌకర్యం కోసం ట్యాంకుల నిర్మాణాలు అదనంగా చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవో భూపాల్‌రెడ్డి, మిషన్ భగీరథ ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.